www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 53 | ఆదివారం | 15, డిసెంబర్ 2024 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## దేశానికే ఆదర్శంగా కులగణన



- 98 శాతం కులగణన పూర్తి
- ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీలు పేదలకే అందుతున్నాయ్
- అమ్మలా ఉండే తెలంగాణ తల్లినే తెచ్చుకున్నాం
- రైతాంగ పోరాటంలో తెగువ చూపిన దొడ్డి కొమురయ్య
- కురుమ భవన ప్రారంభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి
- ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది
- ఎట్టిపరిస్థితుల్లో ఎస్సీ కులాలకు అన్యాయం చేయను
- అందరికీ న్యాయం చేసే బాధ్యత నాదే
- గ్లోబల్ మాదిగ డే కార్యక్రమంలో సీఎం





హైదరాబాద్, డిసెంబర్ 14(వార్త వేదిక సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీలు పేదలకే అందుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అమ్మలా ఉండే తెలంగాణ తల్లినే తెచ్చుకున్నామని అన్నారు. ఆ విగ్రహం మన అమ్మకు, అక్కకు ప్రతిరూపమని పేర్కొన్నారు. దేశానికే ఆదర్శంగా కులగణన చేపడుతున్నామని వివరించారు. 98 శాతం కులగణన జరిగిందని వెల్లడించారు. హైదరాబాద్‌లోని కోకాపేట్‌లో కురుమ భవన ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుమల నిజాయితీని, గొప్పతనాన్ని ముఖ్యమంత్రి కొనియాడారు. కురుమలు అత్యంత నమ్మకస్తులని తాను ఎప్పుడూ చెబుతూ ఉంటానని, ఊళ్లో భూమి అమ్ముకోవాలంటే ముందు కురుమలకు అమ్ముకోవాలని చెబుతుంటానని తెలిపారు. పార్లమెంటులో కూడ కురుమ సోదరుల ప్రాతినిధ్యం పెంచుతామని చెప్పారు."కురుములకు భూమి అమ్మితే డబ్బు నడుముకు కట్టుకుని తెచ్చి ఇస్తారు.. వారు ఇచ్చిన డబ్బును లెక్కపెట్టుకోవాల్సిన అవసరం లేదు. దొడ్డి కొమురయ్య ఆనాడు రైతాంగ పోరాటంలో తెగువ చూపారు. దొడ్డి కొమురయ్య రైతాంగ పోరాటాన్ని ముందుండి నడిపారు. కురుమలు తెలంగాణ పునర్‌నిర్మాణంలో భాగస్వాములు కావాలనేది ప్రభుత్వ కోరిక. ఈ కురుమ భవనం విద్యకు వేదిక కావాలని అన్నారు. కురుమలకు, యాదవులకు రెండేసి చొప్పున ఎంపీ సీట్లు ఇచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కురుమలను గెలిపించుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. గెలవకపోతే టికెట్లు ఎందుకు ఇచ్చారని ప్రశ్నలు వస్తాయని చెప్పారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కురుమ వర్గానికి చెందిన వ్యక్తినేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎట్టిపరిస్థితుల్లో ఎస్సీ కులాలకు అన్యాయం చేయనని, రిజర్వేషన్ల విషయంలో అందరికీ న్యాయం చేసే బాధ్యత తనదేనని తెలిపారు. హైదరాబాద్ లోని హెూటల్ దసపల్లాలో గ్లోబల్ మాదిగ డే – 2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తరాల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం ఓ వర్గం చేస్తున్న పోరాటానికి మద్దతుగా.. ఇటీవల సుప్రీం కోర్టు నుంచి సానుకూల తీర్పు వెలువడింది. దానిని ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుప్రీం కోర్టులోని మాదిగ ఉపకులాల రిజర్వేషన్ల కేసులో బలమైన వాదనలు వినిపించినట్లు వెల్లడించారు. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మాదిగ కుల ఉపకులాల రిజర్వేషన్లపై స్పష్టమైన విధానాన్ని తెలియజేసిందని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ అంశంపై ఎన్నికల సమయంలోనే తమ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టమైన ప్రకటన చేశారని మిగతా 2లో..

## గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం సిద్ధం

- చిత్తశుద్ధితో గురుకులాల ప్రక్షాళన
- ప్రతి నెల 10లోపు విద్యా సంస్థలకు నిధులు
- ఇటీవలే గురుకులాల డైట్ ఛార్జీలు పెంచాం
- గురుకులాల బాటను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం
- గురుకుల పాఠశాలను సందర్శించిన సీఎం
- గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్రారంభం



హైదరాబాద్, డిసెంబర్ 14(వార్త వేదిక సూర్య): ఇటీవలే గురుకులాల డైట్ ఛార్జీలు పెంచాం. గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులు గురుకులాల విద్యార్థుల కంటే ఎక్కువనే భావన ఉంది. గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు అనే గుర్తింపు తీసుకురావాలి. గురుకులాల వ్యవస్థను పీవీ నరసింహారావు హయాంలో తీసుకొచ్చారు. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ఒకప్పటి గురుకుల విద్యార్థి. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి కూడా గురుకులాల విద్యార్థే. గురుకులాల విద్యార్థులు ఎందరో ఉన్నత స్థాయికి వెళ్లారు.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో గురుకుల పాఠశాలను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. అనంతరం గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్‌ను ప్రారంభించారు. ప్రైవేట్ స్కూళ్లు వచ్చాక కొంతవరకు గురుకులాల ప్రభావం తగ్గిందని సీఎం అన్నారు. గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ సర్కారు డైట్ ఛార్జీలు పెంచలేదని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక గురుకులాల డైట్ ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు. 40 శాతం డైట్ ఛార్జీలు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచడం చరిత్ర అని సీఎం అన్నారు. 16 ఏళ్లలో ఒక్కసారైనా కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదని మండిపడ్డారు. పారు. డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్నారు. విద్యార్థులపై పెడుతున్న పెట్టుబడి ఖర్చు కాదని, భవిష్యత్తులో పునర్ నిర్మాణం కోసం పెట్టే ఖర్చు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

## భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు పూర్తి

- దేశ ఐక్యతకు రాజ్యాంగమే ఆధారం
- దానిని దెబ్బతీసేందుకు విషబీజాలు
- ఇవి యావత్ దేశం గర్వపడే క్షణాలు
- దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది
- ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 14(వార్త వేదిక సూర్య): భారత రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందని ప్రధాని మోదీ అన్నారు. ఎందరో మహానుభావులు కలిసి మన రాజ్యాంగాన్ని రచించారని చెప్పారు. రాజ్యంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో మోదీ మాట్లాడారు. ప్రజాస్వామ్య పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశం గర్వపడే క్షణాలని అన్నారు. "దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది. దేశ అధ్యక్షురాలిగా ఆదివాసీ మహిళ ఎన్నికయ్యారు. మహిళలకు అన్ని రంగాల్లోనూ గౌరవం దక్కాలి. మన రాజ్యాంగం మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలిచింది. దేశం అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. ఈ దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలి. ప్రజల మధ్య ఐకమత్యం దేశాభివృద్ధిలో కీలక పాత్ర మిగతా 2లో..



## నేటి నుంచి గ్రూపు-2 పరీక్షలు

- పూర్తి ఏర్పాట్లు చేసిన అధికారులు
- రాష్ట్ర వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలు

హైదరాబాద్, డిసెంబర్ 14 (వార్త వేదిక సూర్య): రాష్ట్ర వ్యాప్తంగా రేపు, ఎల్లుండి గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి టీజీపీఎస్సీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా



కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలను ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించనున్నారు. 783 పోస్టుల భర్తీకి 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ విడుదలైంది. పలు కారణాల వల్ల గ్రూప్-2 పరీక్ష వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ నెల 15, 16 తేదీల్లో పరీక్షలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. పరీక్షకు హాజరయ్యే వారు హాల్ టికెట్‌తో పాటు ఇటీవల దిగిన పాస్ పోర్టు సైజు ఫొటో, ప్రభుత్వంచే జారీ చేయబడ్డ ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని మిగతా 2లో..

## మొదలైన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల సర్వే

- డిసెంబర్ 31 వరకు పూర్తి
- పలు జిల్లాల్లో మార్గ దర్శకాలను జారీచేసిన కలెక్టర్లు

హైదరాబాద్, డిసెంబర్ 14(వార్త వేదిక సూర్య): తెలంగాణ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక సర్వే మొదలైంది. శనివారం నుంచి మొదలైన ఈ సర్వే, డిసెంబర్ 31 వరకు



జరగనుంది. దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్నారు. ఇప్పటికే గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించిన జిల్లా కలెక్టర్లు అందుకు సంబంధించి మార్గ దర్శకాలను జారీ చేశారు. రోజుకు కనీసం 20 దరఖాస్తులను సర్వే చేయాలన్నది ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా ప్రతీ 500 దరఖాస్తులకు ఒక సర్వేయర్ ఉండనున్నారు. పట్టణాల్లో వార్డు అధికారి, బిల్ కలెక్టర్, జూనియర్ అసిస్టెంట్ ఉంటారు. అదే గ్రామాల్లో అయితే గ్రామ కార్యదర్శి, ఉపాధి హామీ మిగతా 2లో..

## మార్చి 3నుంచే ఇంటర్ పరీక్షలు!

- తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఖరారు!
- పరీక్షల తేదీలపై కసరత్తు చేస్తున్న అధికారులు
- అధికారికంగా ప్రకటన వెలువడడమే తరువాయి



హైదరాబాద్, డిసెంబర్ 14(వార్త వేదిక సూర్య): ఇంటర్ పరీక్షల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని, షెడ్యూల్ ఖరారు చేసే అంశం తుది దశలో ఉందని అధికార వర్గాలు తెలిపాయి. షెడ్యూల్ దాదాపుగా ఖరారైందని వివరించాయి. వచ్చే వారంలో అధికారికంగా షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అనధికారిక సమాచారం ప్రకారం.. మార్చిలో పరీక్షలు నిర్వహించాలని, ఆ నెలాఖరులోగా అన్ని పరీక్షలు పూర్తి చేయాలని ప్రభుత్వం మిగతా 2లో..

## త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ

- నిరుద్యోగులకు డిప్యూటీ సీఎం తీపి కబురు



హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): నిరుద్యోగులకు తెలంగాణ డిప్యూటీ సీఎం, మంత్రి మల్లు భట్టి విక్రమార్క తీపి కబురు చెప్పారు. త్వరలోనే 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ వేస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈరోజు రాష్ట్రవ్యాప్త ఒకరోజు హాస్టల్ తనిఖీ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం, మధిర, బోనకల్‌లోని సంక్షేమ, గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంక్షేమ మిగతా 2లో..

## మార్చి నాటికి గ్రూప్-1,3 పరీక్షల ఫలితాలు విడుదల చేస్తాం

- టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం



హైదరాబాద్,డిసెంబర్ 14 (వార్త వేదిక సూర్య): వచ్చే ఏడాది మార్చి నాటికి గ్రూప్-1, 3 పరీక్షల ఫలితాలు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఇక రేపు, ఎల్లుండి నిర్వహించబోయే గ్రూప్-2 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. టీజీపీఎస్సీ కేవలం సిలబస్ మాత్రమే ఇస్తుందని, ఏ బుక్ చదవాలన్నది అభ్యర్థుల ఇష్టమని ఆయన చెప్పారు. గ్రూప్-2 ఇప్పటి వరకు నాలుగు సార్లు వాయిదా పడింది. హైకోర్టు, సుప్రీంకోర్టులో గ్రూప్-2 ఎగ్జామ్‌కు అన్ని అడ్డంకులు తొలగిపోయాయి. 5 లక్షల 51 వేల మంది గ్రూప్-2 కోసం మిగతా 2లో..



## నాణ్యమైన ఆహారం అందించలేరా..?

- కాంగ్రెస్ నిర్లక్ష్యం : గురుకులాల పాలిట శాపం
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించిన హరీశ్‌రావు
- వరుస ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో కలవరం
- కనీసం నాణ్యమైన ఆహారాన్ని కూడా అందించలేరా..? : హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 14 (వార్త వేదిక సూర్య): విద్యార్థుల ఆరోగ్యాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, తద్వారా విద్యార్థులు ప్రాణాలు సంకటంగా మారాయని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం.. గురుకుల విద్యార్థులకు శాపంగా మారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని లీలావతిని హరీశ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 10న కిచిడీ తిని 15 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. మంచి ఆసుపత్రికి పంపకుండా హాస్టల్‌లో ఉంచి వారికి చికిత్స అందించారని పేర్కొన్నారు. నాలుగు రోజులు గడించినా మిగతా 2లో..

## థియేటర్‌లో అనుకోకుండా జరిగిన ఘటన


- కేసు విషయంలో ఎన్నో మాట్లాడాలని ఉన్నా
- కోర్టు ఆదేశాల మేరకు మాట్లాడలేకపోతున్నా
- ఘటనలో నా ప్రమేయం లేదు: అల్లు అర్జున్
- త్వరలోనే బాధిత కుటుంబాన్ని కలుస్తా
- చంచల్‌గూడ జైలు నుంచి విడుదలైన అల్లు అర్జున్
- అల్లు అర్జున్ అరెస్టును ఖండించిన సినీ ప్రముఖులు



హైదరాబాద్, డిసెంబర్ 14(వార్త వేదిక సూర్య): తనపై నమోదైన కేసుకు సంబంధించి అనేక విషయాలు మాట్లాడాలని ఉన్నా, కోర్టు ఆదేశాల మేరకు మాట్లాడలేకపోతున్నట్లు అల్లు అర్జున్ స్పష్టం చేశారు. సంధ్య థియేటర్ వద్ద విషాదకర సంఘటన జరగడం పట్ల మరోసారి బాధిత కుటుంబానికి క్షమాపణలు చెప్పిన ఆయన, త్వరలోనే ఆ కుటుంబాన్ని కలుస్తానని వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి తనకు మద్దతు ఇస్తున్న వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇవాళ ఉదయం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలైన అల్లు అర్జున్, జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తనపై చూపించిన ప్రేమ, అభిమానానికి అభిమానులకు, దేశవ్యాప్తంగా మద్దతిచ్చిన మీడియాకు కృతజ్ఞతలు మిగతా 2లో..

## బీజేపీ రాజ్యాంగాన్ని రక్షిస్తాననడం విడ్డూరం

- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్య



న్యూఢిల్లీ, డిసెంబర్ 14(వార్త వేదిక సూర్య): రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలని వీడీ సావర్కర్ చెబితే ఇప్పుడు బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని రక్షిస్తామని అనడం విడ్డూరంగా ఉందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. రాజ్యాంగంపై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో రాహుల్ పాల్గొన్నారు. రాజ్యాంగంలో మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## నేటి పిల్లలను రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటమే మా ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 30 ఎకరాల్లో 250 కోట్ల వరకు ఖర్చు**

**రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఉన్న గురుకుల పాఠశాలల సందర్శన కార్యక్రమం : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

నల్లగొండ టౌన్, డిసెంబర్ 14(వార్తా వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డైట్ చార్జీలు 40 శాతం కాస్మొటిక్ చార్జీలు 200 శాతం పెంచిన నేపథ్యంలో నకిరేకల్ పట్టణంలోని ఎస్ ఎల్ బి సిలోని గురుకుల బాలికల పాఠశాలను శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి డైట్ & కాస్మొటిక్ మెనూ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు, రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఉన్న గురుకుల పాఠశాలల సందర్శన కార్యక్రమం..ఈరోజు జరుగుతుంది అన్నారు, నేటి పిల్లలను రేపటి భావి భారత పౌరులుగా తీర్చి దిద్దటమే మా ప్రభుత్వ లక్ష్యం, గత ప్రభుత్వంలో గురుకుల పాఠశాల ఏర్పాటు చేశారు కానీ వసతులు కల్పియ్యలేదు అన్నారు, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు గతంలో పెంచలేదు, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 30 ఎకరాల్లో 250 కోట్ల వరకు ఖర్చు చేసి అన్ని గురుకులాలు ఒకే చోట నిర్మాణం చేపట్టబోతున్నాం అన్నారు. విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం, విద్యార్థులు కూడా కష్టపడి గొప్పగా ఎదగాలి. ఇష్టంతో చదివితే గొప్పగా ఐతారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, మండల విద్యాధికారి,స్థానిక మున్సి పాలిటీ చైర్మన్ చెవుగోని రజిత - శ్రీనివాస్, పిఎ సి ఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రూపు-2 పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు సూచించారు. ఇక మహిళా అభ్యర్థులకు మంగళసూత్రం, గాజుల వరకే అనుమతించనున్నారు. ఇతర ఆభరణాలు ఉంటే అనుమతించమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ చెప్పులే ధరించాలన్నారు. బెల్టులు, రిమోట్ కీస్‌కు అనుమతి లేదని తెలిపారు.

## మొదలైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బంది వివరాలు సేకరించనున్నారు. ఒకరోజు ముందుగానే సర్వే గురించి గ్రామాలు, వార్డులకు సమాచారం ఇచ్చారు. దీనికి సంబంధించి పత్రాలను రెడీ చేయాలని ప్రజలకే తెలిపారు. ఇక కలెక్టర్లు, హౌసింగ్ శాఖ పీడీలు దిగువస్థాయికి వెళ్లి యాప్‌లో వివరాల నమోదు తీరును గమనిస్తున్నారు. ఇళ్ల కేటాయింపులో తొలుత వికలాంగులకు, అనాథలు, ఒంటరి మహిళలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కార్మికులు, ఆదివాసీలకు ప్రయార్టీ ఇవ్వనుంది ప్రభుత్వం. ఈ విషయాన్ని స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇక దరఖాస్తుదారుడు ఉన్న సొంత ఇల్లు లేదా అద్దె ఇంటి ఫోటోలు తీసి అందులో యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. దీనికితోడు వారికున్న స్థలాల వివరాలు సేకరిస్తున్నారు. ఇలా చేయడం వల్ల అసలైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని ప్రభుత్వం ఆలోచన. డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇస్తున్నట్లు గత ప్రభుత్వం ప్రకటించింది. కేవలం కార్యకర్తలకు మాత్రమే వచ్చాయి. ఈసారి అలా కాకుండా అసలైన లబ్ధిదారులను న్యాయం జరిగేలా చేస్తోంది కాంగ్రెస్ సర్కార్. ఏడాదికి నాలుగున్నర లక్షల మంది ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఓవరాల్‌గా పరిశీలిస్తే రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఆలోచన చేస్తోంది. ఎన్నికల సమయంలో పార్టీ ఇచ్చిన హామీ నెరవేరుతుందని అధికార పార్టీ భావిస్తోంది.

## మార్చి నాటికి గ్రూప్-1,3 పరీక్షల ఫలితాలు విడుదల చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

దరఖాస్తు చేసుకున్నారు. 75 శాతం ఇప్పటి వరకు హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారు. అభ్యర్థులు ధైర్యంగా పరీక్షలు రాయండి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తాం అని బుర్రా వెంకటేశం తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై నమ్మకం ఉంచి పరీక్షలురాయండి. ఎవరి ఓఎంఆర్ షీట్ వారికే ఉంటుంది. ప్రతి అభ్యర్థికి బయోమెట్రిక్ తప్పనిసరి. వేగంగా గ్రూప్-2 పరీక్షల ఫలితాలు ఇస్తాం. పది రోజులుగా అన్ని అంశాలను సమీక్షించుకున్నాం. పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయని టీజీపీఎస్సీ చైర్మన్ పేర్కొన్నారు.

## త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ

(మొదటి పేజీ తరువాయి)

వసతి గృహాల్లో కొత్త మెనూను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. 10 సంవత్సరాలుగా మెస్, 16 సంవత్సరాలుగా కాస్మోటిక్ ఛార్జీలలో పెరుగుదల లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామన్నారు. అలాగే త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్నారు. ం

## మార్చి 3నుంచే ఇంటర్ పరీక్షలు!

(మొదటి పేజీ తరువాయి)

భావిస్తోంది.దీనికి అనుగుణంగా మార్చి 3వ తేదీ నుంచే ఇంటర్ పరీక్షలు ప్రారంభిచనున్నట్లు సమాచారం. ఇంటర్ అన్ని గ్రూపులకు చెందిన పరీక్షలు నిర్వహించేందుకు దాదాపు 15 నుంచి 20 రోజుల సమయం పడుతుంది. నెలాఖరులోగా పరీక్షలు పూర్తిచేయాలంటే మార్చి 3న పరీక్షలు ప్రారంభించాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. ఇక, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ ఫిబ్రవరిలో పూర్తిచేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇంటర్ పరీక్షల ఫీజు గడువు డిసెంబర్ 3 తో ముగియగా ఆలస్య రుసుముతో జనవరి 2 వరకు ఫీజు చెల్లించే అవకాశం ఇంటర్ బోర్డ్ కల్పించింది. రూ.2 వేల ఆలస్య రుసుముతో ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 9 నుంచి 10 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరవుతారని ఇంటర్ బోర్డ్ అధికారులు తెలిపారు. దీనికి తగ్గట్లు రాష్ట్రంలో పరీక్షలకు ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు.

# దేశానికే ఆదర్శంగా కులగణన

(మొదటి పేజీ తరువాయి)

గుర్తు చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. మాదిగలకు సంబంధించి అనుకూల నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు దానంతట అదే రాలేదని వ్యాఖ్యానించిన సీఎం రేవంత్ రెడ్డి.. మాదిగలకు అనుకూలంగా తీర్పు రావటంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ గారి నేతృత్వంలో ప్రత్యేకంగా న్యాయవాదులను నియమించి వాదనను వినిపించినట్లు



తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు విలువరించటంతో ఇక రాష్ట్ర ప్రభుత్వం సైతం ఆ తీర్పును తూచా తప్పకుండా అమలు చేస్తుందని శాసనసభ వేదిక ప్రకటించినట్లు సీఎం తెలిపారు. తెలంగాణ సమస్యలానే ఎస్సీ వర్గీకరణ సమస్యను జఠిలంగా మారిపోయిందన్న సీఎం రేవంత్ రెడ్డి.. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వాలు నిర్ణయం తీసుకుని అమలు చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. తరాలుగా మాదిగలు ఆకాంక్షిస్తున్నట్లుగా రిజర్వేషన్ల వర్గీకరణ అంశంలో న్యాయం ఉందని.. వారికి న్యాయం చేయాలని ఆలోచన తమ ప్రభుత్వానికి ఉందని తెలిపారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే కార్యచరణ మొదలుపెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా వర్గీకరణను అమలు చేసేందుకు చేపట్టాల్సిన విధివిధానాలపై అధ్యయనం చేసేందుకు అధ్యయనం చేస్తున్నామని, అందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించినట్లు తెలియజేశారు. 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని జ్యుడిషియల్ కమిషన్ సైతం నియమించినట్లు వెల్లడించారు. మరో వారం రోజుల్లో నివేదిక వచ్చే అవకాశం ఉందని, దాని ఆధారంగానే ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం మాదిగ కులస్తులు అడగకుండానే ప్రభుత్వంలో మంచి అవకాశాలు కల్పిస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి.. సీఎం పేషీలో ఆ సామాజిక వర్గం వాళ్లు ఉండాలనే ఉద్దేశ్యంతోనే డాక్టర్ సంగీతను నియమించినట్లు తెలిపారు. వందల ఏళ్ల చరిత్ర ఉన్న ఉస్మానియా యూనివర్సిటీలో ఎన్నడూ లేనివిధంగా వైస్ ఛాన్స్ లర్ గా ఈ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించినట్లు తెలిపారు. %××% వీసీగా, విద్యా కమిషన్ మెంబర్ గా, ఉన్నత విద్యా శాఖలో మాదిగ సామాజిక వర్గానికి అవకాశం కల్పించామంటూ ప్రకటించారు. ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న స్కిల్ యూనివర్సిటీ బోర్డు డైరెక్టర్ గాను పగిడిపాటి దేవయ్యను నియమించామన్న రేవంత్ రెడ్డి.. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం మాదిగ సామాజిక వర్గానికి అన్యాయం జరగదని, జరగనివ్వనని తెలిపారు. ఎస్సీలకు న్యాయం చేసేందుకు అన్ని విషయాలు విధాలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అయితే ఎస్సీ వర్గీకరణ అమల్లో కొంత ఆలస్యం కావచ్చని.. కానీ తప్పక న్యాయం జరుగుతుందని ఈ విషయంలో ఎవరికీ ఎటువంటి అనుమానాలు అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ వర్గీకరణను సమర్థవంతంగా అమలు చేసి బాధితులకు న్యాయం చేసే బాధ్యత తనదేనని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

పోషిస్తుంది. భిన్నత్వంలో ఏకత్వం మనదేశ గొప్ప విధానం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత స్వార్థపరుల వల్ల అనేక కష్టాలు పడ్డాం. బానిస మనస్తత్వంతో ఉన్నవాళ్లు దేశాభివృద్ధికి ఆటంకం కలిగించారు. దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు విషబీజాలు నాటారు" అని మోదీ అన్నారు. ఉపాధిని వెతుక్కుంటూ పేదలు పలు ప్రాంతాలకు వెళ్తారని, పేదలకు ఇబ్బంది లేకుండా 'వన్ నేషన్ - వన్ రేషన్ కార్డ్' విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. "పేదలు ఎక్కడున్నా రేషన్ సులువుగా తీసుకోలగాలి. ఆయుష్మాన్ కార్డు ద్వారా ఉచితంగా వైద్య చికిత్స అందిస్తున్నాం. డిజిటల్ ఇండియా దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. మన రాజ్యాంగం అన్ని భాషలను గౌరవించింది. రాష్ట్రాల మాతృభాషల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టాం. మాతృభాషలో చదివిన పిల్లల్లో సమగ్ర వికాసం సాధ్యపడుతుంది" అని మోదీ అన్నారు. "మన రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు, రాజ్యాంగ నిర్మాతల కృషిని మట్టిపాలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించింది. భిన్నత్వంలో ఏకత్వ భావనను ఆ పార్టీ అర్థం చేసుకోలేదు. రాజ్యాంగ శక్తి, ప్రజల ఆశీర్వాదం మాకున్నాయి. మా పరిపాలన చూసి ప్రజలు మూడు సార్లు మాకు అధికారం ఇచ్చారు. ఎన్ని కష్టాలు వచ్చినా రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలు అండగా నిలిచారు. ఈ దేశాన్ని ఒకే కుటుంబం 55 ఏళ్లపాటు పాలించింది. ఆ కుటుంబం ఈ దేశానికి అనేక విధాలుగా నష్టం కలిగించింది. 1947 నుంచి 1952 వరకు ఎన్నికైన ప్రభుత్వం మనకు లేదు. ఆ సమయంలో ఆ కుటుంబం ఈ దేశానికి చేసిన నష్టం అంతా ఇంతా కాదు. రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు అనేక విధాలుగా ప్రయత్నించారు. రాజ్యాంగ మార్పుపై రాష్ట్రాల సీఎంలకు నెహ్రూ లేఖలు రాశారు. ఆయన తప్పు చేస్తున్నారని అప్పటి స్పీకర్ రాజేంద్ర ప్రసాద్ చెప్పారు. ఎంతోమంది పెద్దలు సలహాలు ఇచ్చినా నెహ్రూ వినలేదు. రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు అనేకసార్లు ప్రయత్నించారు" అని మోదీ వ్యాఖ్యానించారు. "ఆనాటి కాంగ్రెస్ నేతలు రాజ్యాంగానికి 75 సార్లు సవరణలు చేశారు. ఎమర్జెన్సీ విధించి ప్రజల హక్కులు హరించారు. వేలాది మందిని జైళ్లకు తరలించారు. కోర్టుల నోరు, పత్రికల గొంతు నొక్కేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదోన్నతిని కూడా అడ్డుకున్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అనేక కుట్రలు పన్నారు. నెహ్రూ, ఇందిర, రాజీవ్ ముగ్గురూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీశారు. కీలక నిర్ణయాలు తీసుకునేది పార్టీ అధ్యక్షురాలు అని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అన్నారు. ఇదే కాంగ్రెస్ పాలన తీరుకు నిదర్శనం" అని మోదీ విమర్శలు గుప్పించారు. లోక్‌సభలో రాజ్యాంగంపై రెండో రోజులుగా చర్చ జరుగుతోంది.

అధికార, విపక్ష ఎంపీలు రాజ్యాంగంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. రాజ్యాంగంపై చర్చకు ప్రధాని మోదీ సమాధానం ఇస్తున్నారు. నిన్న రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. దీనిపై విపక్షాల నుంచి ప్రియాంక గాంధీ స్పందించారు. రెండో రోజు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రారంభించారు. రెండో రోజు కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రాజ్యాంగంపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమయంలో అదానీ, అగ్నివీర్, పార్శ్వ ప్రవేశానికి సంబంధించి మోదీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డాడు. ఈ నేపథ్యంలోనే విపక్షాల ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభకు వచ్చారు. ప్రధాని మోదీ లోక్‌సభకు చేరుకోగానే బీజేపీ ఎంపీలు జై శ్రీరామ్ నినాదాలు చేయడం ప్రారంభించారు. 75 ఏళ్ల రాజ్యాంగ యాత్ర గొప్ప ప్రయాణం అని ప్రధాని మోదీ అన్నారు. మన రాజ్యాంగ నిర్మాతల దీర్ఘకాలిక దృక్పథం, సహకారంతో ముందుకు సాగుతున్నాం. ఇది సంబరాలు జరుపుకోవాల్సిన క్షణం అని ప్రధాని మోదీ అన్నారు. ఈ ఉత్సవంలో పాల్గొన్న వారందరికీ ప్రధాని మోదీ అభినందనలు. లోక్‌సభలో రాజ్యాంగంపై జరిగిన చర్చకు ప్రధాని మోదీ స్పందిస్తూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, ఆ సమయంలో భారతదేశానికి వ్యక్తీకరించిన అన్ని అవకాశాలను అధిగమిస్తూ భారత రాజ్యాంగం ఇక్కడికి తీసుకువచ్చిందని అన్నారు. ఈ గొప్ప విజయానికి రాజ్యాంగ నిర్మాతలతో పాటు దేశంలోని లక్షలాది మంది పౌరులకు గౌరవపూర్వకంగా నమస్కరిస్తున్నానన్నారు. రాజ్యాంగ నిర్మాతలు ఈ విషయంలో చాలా స్పృహతో ఉన్నారని ప్రధాని మోదీ అన్నారు. 1950 నుంచి భారతదేశంలో ప్రజాస్వామ్యం వస్తోందని నమ్మలేదు. భారతదేశ ప్రజాస్వామ్యం, భారతదేశ గణతంత్ర గతం చాలా గొప్పది. ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు ప్రధాని మోదీ. అందుకే భారతదేశాన్ని నేడు ప్రజాస్వామ్య మాతగా పిలుస్తున్నారు. మనది భారీ ప్రజాస్వామ్యం మాత్రమే కాదు, ప్రజాస్వామ్యానికి తల్లి కూడా అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మహిళా సాధికారతపై ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. రాజ్యాంగంలో మహిళా శక్తి కీలక పాత్ర పోషించిందని ప్రధాని మోదీ అన్నారు. చాలా దేశాలు మహిళలకు ఓటు హక్కును చాలా ఆలస్యంగా ఇచ్చాయని, అయితే భారతదేశంలో రాజ్యాంగం మొదటి నుండి మహిళలకు ఈ హక్కును కల్పించిందని ఆయన గుర్తు చేశారు. భారత ప్రజాస్వామ్యం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు . అందుకే భారతదేశాన్ని ప్రజాస్వామ్య మాతగా పిలుస్తారు. మనది పెద్ద ప్రజాస్వామ్యం మాత్రమే కాదు. మనం ప్రజాస్వామ్యానికి తల్లి వంటిదని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

# నాణ్యమైన ఆహారం అందించలేరా..?

(మొదటి పేజీ తరువాయి)

అయినా వారు పూర్తి ఆరోగ్యవంతులు కాలేదు. విద్యార్థిని లీలావతిని నిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. మౌనంగా ఇలా నిమ్స్ ఆసుపత్రి బెడ్‌పై ఉండటం చూస్తే మనసు కలిచివేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విద్యార్థిని త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నా నన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగుల్చు తున్నది అని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. వాంకిడి గురుకుల విద్యార్థులకు చికిత్స అందించడంలో జరిగిన వైఫల్యం ఇక్కడ కనిపిస్తున్నది. మొన్న శైలజ మృతికి ప్రభుత్వం కారణం అయ్యింది.

ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు? రాష్ట్ర వ్యాప్తంగా కాదు, కనీసం సొంత జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను సైతం పట్టించుకోని నిర్లక్ష్యపు ముఖ్యమంత్రి ఈ రేవంత్ రెడ్డి.

గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ అభం శుభం తెలియని విద్యార్థులకు శాపం అవుతున్నదని ప్రాణాలను బలిగొంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పినా అర్థం కావడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. విద్యా మంత్రి, ఎస్సీ, ఎస్టీ మంత్రి కూడా రేవంత్ రెడ్డి. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖల నిర్వహణలో వైఫల్యం. చూడడానికి వెళ్తే ప్రతిపక్ష నాయకులను అడ్డుకుంటారు. సబితా ఇంద్రా రెడ్డిని, సత్యవతి రాథోడ్‌ని అరెస్టు చేశారు.

ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంపై ఉన్న ధ్యాస, కనీసం జిల్లాలో ఉన్న పిల్లల భవిష్యత్తుపై లేదా? నిన్న నల్గొండ - కేతేపల్లి మండలం గురుకులంలో ఐదో తరగతి చదువుతున్న నీలం సాయి గణేష్ పాము కాటుకు గురయ్యాడు.

ఆసుపత్రి పాలయ్యాడు. ఫుడ్ పాయిజన్ కేసులు, కుక్క కాట్లు, పాము కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాక్‌లు నిత్య కృత్యం అవుతున్న ప్రభుత్వం ముద్దు నిద్ర వేడడం లేదు. ఇప్పటి వరకు 49 మంది విద్యార్థులు చనిపోతే ఉలుకు లేదు పలుకు లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# థియేటర్‌లో అనుకోకుండా జరిగిన ఘటన

(మొదటి పేజీ తరువాయి)

చెబుతున్నానంటూ అల్లు అర్జున్ పేర్కొన్నారు. సంధ్య థియేటర్‌లో జరిగింది అనుకోని ఘటన అని, అందులో తన ప్రమేయం లేదని స్పష్టం చేశారు. గత 20 ఏళ్లుగా సంధ్య థియేటర్‌కు వెళ్తున్నానని, ఇప్పటి వరకు 30 సార్లు సంధ్య థియేటర్‌కు వెళ్లినట్లు తెలిపారు. ఇలాంటి దుర్ఘటన ఎప్పుడూ జరగలేదని అన్నారు. మరోవైపు జైలు నుంచి ఇంటికి చేరుకున్న అల్లు అర్జున్‌కు ప్రముఖుల నుంచి పరామర్శలు వెల్లువెత్తుతున్నాయి. నందమూరి బాలకృష్ణ స్వయంగా అల్లు అరవింద్‌కు ఫోన్ చేసి అల్లు అర్జున్‌తో మాట్లాడి పరామర్శించారు. ఈ మేరకు కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. 'పుష్ప' దర్శక నిర్మాతలతో పాటు హీరోలు విజయ్ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ, రానా, నాగచైతన్య, సుధీర్ బాబు, దర్శకులు రాఘవేంద్రరావు, కొరటాల శివ, వంశి పైడిపల్లి, బి.గోపాల్, ఆర్. నారాయణమూర్తి, నిర్మాతలు సురేశ్ బాబు, దిల్ రాజు, బీవీఎస్ఎన్ ప్రసాద్, సంగీత దర్శకుడు తమన్ సహా పలువురు సన్నిహితులు, మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, అవంతి శ్రీనివాస్‌లు అల్లు అర్జున్‌ను కలిసి మద్దతు ప్రకటించారు. కాసేపు అల్లు అరవింద్, అల్లు అర్జున్‌లతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ముఖ్యంగా చిరంజీవి సతీమణి సురేఖ అల్లుఅర్జున్ నివాసానికి చేరుకోగానే సోదరుడు అల్లు అరవింద్ దగ్గరుండి బన్నీ వద్దకు తీసుకెళ్లారు. తనను హత్తుకొని సురేఖ ఒకింత భావోద్వేగానికి గురికావడంతో అల్లు అర్జున్ కళ్లు చెమ్మగిల్లాయి. ఇలా సినీ, రాజకీయ ప్రముఖులు, సన్నిహితులతో అల్లు అర్జున్ నివాసం వద్ద సందడి నెలకొంది. మరోవైపు అభిమానులు ఎవరూ అర్జున్ నివాసానికి రాకుండా పోలీసులు మూడు వైపుల బారికెడ్లు ఏర్పాటు చేసి భారీ బందోబస్తు నిర్వహించారు. అల్లుఅర్జున్ అరెస్టుపై యావత్ చిత్ర పరిశ్రమ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. అరెస్టును ఖండిస్తూ పలువురు నటీనటులు తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. సినిమా వాళ్లకు సంబంధించిన ఏ విషయంలోనైనా ప్రభుత్వ అధికారులు, మీడియా చూపించే ఉత్సాహం సాధారణ పౌరులపై కూడా ఉండాలని కోరుకుంటు న్నట్లు నాని తెలిపారు. మంచి సమాజంలో జీవించాలన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని, ఆ ఘటన నుంచి పరిశ్రమ ఎన్నో పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. ఈ ఘటనలో ఒక వ్యక్తిని నిందించడం సరైనది కాదని నాని అభిప్రాయపడ్డారు. బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్ కూడా ఇదే అంశంపై ఓ సినీ వేడుకలో పరోక్ష వ్యాఖ్యలు చేశారు. భద్రతాపరమైన, ఇతర అంశాలను నటీనటులు ఒక్కరే చూసుకోలేరని, జాగ్రత్తగా ఉండాలని మాత్రమే వాళ్ల చుట్టుపక్కల వారికి సూచిస్తుంటారని వరుణ్ ధావన్ తెలిపారు. ఈ విషయంలో ఒక వ్యక్తిని మాత్రమే నిందించడం అన్యాయమన్నారు. పుష్ప-2 కథానాయిక రష్మిక కూడా బన్నీ అరెస్టుపై ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను తాను నమ్మలేకపోతు న్నానని, సంధ్య థియేటర్ వద్ద దురదృష్టకరమని, ఆ ఘటన తన హృదయాన్ని కలచివేస్తుందని పేర్కొంది. అదే సమయంలో ఒకే వ్యక్తిని నిందించడం సబబు కాదని అల్లు అర్జున్‌కు రష్మిక తన మద్దతు ప్రకటించింది. థియేటర్ల వద్ద తొక్కిసలాట ఘటన బాధాకరమన్న నటుడు నితిన్ ఈ ఘటనను తప్పుపట్టడం కంటే దాన్ని నుంచి పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. మరో కథానాయకుడు సందీప్ కిషన్ కూడా బన్నీ అరెస్టును తప్పుపట్టారు. ఊహించని ఘటనలో ఒకే వ్యక్తి ఎలా బాధ్యత వహించగలరని ప్రశ్నించారు. దర్శకుడు అనిల్ రావిపూడి కూడా స్పందిస్తూ సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన మెరుగైన భద్రత అవసరాలను గుర్తు చేస్తుందన్నారు. ఇలాంటి ఘటనలు పురావృతం కాకుండా చూసుకుందామని పిలుపునిచ్చిన అనిల్, బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంలో అర్జున్ బాధ్యతాయుతంగా వ్యవహరించారన్నారు. అలాంటి వ్యక్తిని ఒక్కరినే బాధ్యత వహించమనడం సరైన నిర్ణయం కాదని అనిల్ అభిప్రాయపడ్డారు. మరో దర్శకుడు అజయ్ భూపతి అల్లు అర్జున్ అరెస్టును ఖండించారు. దర్శకుడు రాంగోపాల్ వర్మ అల్లు అర్జున్ అరెస్టుపై ప్రభుత్వాలకు నాలుగు ప్రశ్నలు సంధించారు. పుష్కరాలు, బ్రహ్మోత్సవాల్లాంటి ఉత్సవాల్లో తోపులాటలో భక్తులు పోతే దేవుళ్ల అరెస్టు చేస్తారా అంటూ ప్రశ్నించారు. ఎన్నిక ప్రచారాల తొక్కిసలాటలో ఎవరైనా చనిపోతే రాజకీయ నాయకులన్ని అరెస్టు చేస్తారా అని ప్రశ్నించిన వర్మ, ప్రీ రిలీజ్ ఫంక్షన్లలో ఎవరైనా పోతే హీరో హీరోయిన్లను అరెస్టు చేస్తారా అంటూ తనదైన శైలిలో ప్రశ్నల వర్షం కురిపించారు. అలాగే భద్రత ఏర్పాట్లు పోలీసులు, నిర్వహకులు తప్ప హీరోలు, ప్రజా నాయకులు ఎలా నియంత్రించగలరని ఆర్జీవీ ప్రశ్నించారు. అల్లు అర్జున్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలియగానే జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి కుటుంబసభ్యులు, సన్నిహి తులు తరలివచ్చారు.

మెగాస్టార్ చిరంజీవి దంపతులతోపాటు మెగా బ్రదర్ నాగబాబు, రానా, దర్శకులు సుకుమార్, రాఘవేందర్‌రావు వచ్చి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. అటు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు నిర్మాత దిల్‌రాజు వచ్చి స్టేషన్‌లో ఉన్న బన్నీని కలిసి ధైర్యం చెప్పారు. నాంపల్లి కోర్టుకు దర్శకుడు త్రివిక్రమ్, నిర్మాతలు నాగవంశీ, బన్నీ వాసు, ఎస్‌కేఎన్ సహా ఆయన సన్నిహితులు హాజరై కోర్టులో జరుగుతున్న పరిణామాలను గమనించారు. ఎప్పటికప్పుడు అల్లు అర్జున్‌కు ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. అల్లు అర్జున్ అరెస్టుపై మెగాస్టార్ చిరంజీవి, పవన్ కల్యాణ్ ఏ విధంగా స్పందిస్తారనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# బీజేపీ రాజ్యాంగాన్ని రక్షిస్తాననడం విడ్డూరం

(మొదటి పేజీ తరువాయి)

అసలు భారతీయతే లేదనీ, దాని స్థానంలో మనుస్మృతి ఉండాలని ఆర్ఎస్ఎస్, బీజేపీ సిద్ధాంతకర్త వీడీ సావర్కర్ చెప్పిన మాటలను రాహుల్ గుర్తు చేశారు. ఏకలవ్యుడి బొటనవేలిని ద్రోణుడు నరికించినట్లే అదానీ, అంబానీ లాభం కోసం చిన్న వ్యాపారుల వేలిని బీజేపీ కత్తిరించిందని రాహుల్ వ్యాఖ్యానించారు. అగ్నివీర్, ప్రశ్నపత్రాల లీక్‌ల ద్వారా యువత బొటనవేలిని కత్తిరించారని మండిపడ్డారు. మద్దతుధర కోసం ఉద్యమిస్తున్న రైతుల బొటనావేలిని కత్తిరించారని దుయ్యబట్టారు. సామాజిక, ఆర్థిక సమానత్వం లేకుంటే రాజకీయ సమానత్వం ఉండదని అంబేద్కర్ చెప్పారన్న రాహుల్, కులగణనతో సమానత్వం వైపు అడుగులేస్తామని తెలిపారు. మతం, జాతి, కులం, లింగం లేదా జన్మస్థలం ఆధారిత వివక్షను నిషేధించాలని రాజ్యాంగం చెబితే బీజేపీ మాత్రం విద్వేషాన్ని వ్యాప్తి చేస్తోందని తెలిపారు. మనుస్మృతి వంటి ప్రాచీన విధానాలతోనే దేశం నడవాలని బీజేపీ కోరుకుంటోందని ఆరోపించారు. రాజ్యాంగం గురించి, భారతదేశాన్ని ఎలా నడపాలని ఆర్ఎస్ఎస్ సుప్రీం లీడర్ సావర్కర్ భావించారో చెబుతూ నా ప్రసంగాన్ని ప్రారంభించాలనుకుంటు న్నాను. "రాజ్యాంగంలో చెత్త విషయం ఏమిటంటే, దానిలో భారతీయత ఏమీ లేదు. మనుస్మృతి అనేది మన హిందూ దేశానికి వేదాల తర్వాత అత్యంత పూజనీయమైనది. మన ప్రాచీన కాలం నుంచి మన సంస్కృతి, ఆచారాలు, ఆలోచనలు, ఆచరణలకు ఆధారమైంది." ఇవి సావర్కర్ చెప్పిన మాటలు. సావర్కర్ తన రచనల్లో మన రాజ్యాంగంలో భారతీయత ఏమీ లేదని స్పష్టంగా చెప్పారు. రాజ్యాంగాన్ని మనుస్మృతితో భర్తీ చేయాలని ఆయన చెప్పారు. దానికి వ్యతిరేకంగానే మేం పోరాటం చేస్తున్నామన్నారు. మరోవైపు, భారత్‌లో అందరికీ సమాన ఓటు హక్కు ఉన్నప్పటికీ ఇక్కడ మైనారిటీలకు ఎలాంటి హక్కులు ఉండడం లేదని దుష్ప్రచారం చేయడం సరికాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ విపక్షాలకు హితవు పలికారు. 75 ఏళ్ల రాజ్యాంగ ప్రస్థానంపై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో మాట్లాడిన రిజిజూ మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్‌తోపాటు %బీజాపీ% ప్రభుత్వాలు కూడా ఎంతో కృషి చేశాయని చెప్పారు. ఇప్పుడు విపక్షాలు వారి వ్యాఖ్యలతో అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠను దిగజార్చవద్దని హితవు పలికారు. భారత్‌లో మైనారిటీలకు చట్టబద్ధమైన భద్రత ఉందన్న మంత్రి ప్రభుత్వం ఆ నిబంధనకు కట్టుబడి ఉందని వివరించారు. ఐరోపా దేశాల్లో 48 శాతం మైనారిటీలు, ముఖ్యంగా ముస్లింలు వివక్ష ఎదుర్కొంటున్నారని ఒక సర్వేలో తేలిందన్నారు.









# మోహన్ బాబుపై కేసు పెట్టిన మహేశ్వరం జర్నలిస్టు

**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):** ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు నిత్య కృత్యంగా మారాయని, ఇది చాలా బాధాకరమని మహేశ్వరం నియోజకవర్గ జర్నలిస్టులు అన్నారు. గత 4 రోజుల క్రితం నటుడు మంచు మోహన్ బాబు ఇంటి వద్ద నెలకొన్న పరిస్థితులను ప్రజలకు తెలియజేయడానికి వెళ్ళిన జర్నలిస్టువపై దాడి చేసిన సందర్భంగా శనివారం మహేశ్వరం చౌరస్తా అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం మహేశ్వరం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఏఎస్ఐ రమేష్ కు మోహన్ బాబును అరెస్టు చేయాలని ఫిర్యాదు చేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఇది ప్రజాస్వామ్యంలో భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమేనన్నారు. వార్తను కవర్ చేసేందుకు వెళ్లిన రిపోర్టర్లపైన దాడి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. రోజురోజుకూ దాడులు పెరిగిపోతున్న నేపథ్యంలో జర్నలిస్టులభద్రతకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. మీడియా ప్రతినిధులపై దాడి చేసిన వారిని, ప్రోత్సహించిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై హత్యాయత్నం కేసులో అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.

ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు నిత్య కృత్యంగా మారాయని, ఇది చాలా బాధాకరమ న్నారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మరోసారి జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మహేశ్వరం జర్నలిస్టులు కోరారు. గాయపడ్డ టీవీ9 రంజిత్ కు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని మహేశ్వరం జర్నలిస్టులు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జగన్ రెడ్డి, కబీర్, బంటు వెంకటేశం, తడక నరసింహ , పల్స నరసింహ, పాల కుర్ల వెంకటేష్, జనార్ధన్, గాజుల నరసింహ, దానప్పగారి చంద్రశేఖర్,శ్రీను రాజేష్, ప్రవీణ్, వెంకటేశం, గొంగడి శ్రీను, రాజేశ్వరి, ముత్తయ్య ముదిరాజ్, ప్రభాకర్, నాగేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



## హాస్టల్ పరిసరాలు ప్రాంతంను పరిశుభ్రంగా ఉంచాలి

**- ఎంపీడీవో శైలజ రెడ్డి**

**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండల కేంద్ర పరిధిలో గల ఎస్సీ బాలికల హాస్టల్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన కామన్ డైట్ ప్లాన్ లో భాగంగా ఇవాళ మండల పరిషత్తు అభివృద్ధి అధికారి.పి. శైలజ రెడ్డి, ఎంపీవో . ఎన్. రవీందర్ రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ రఘు విద్యార్థులకి మెస్ ఛార్జీలు పెంచిన సందర్భంగా ఎస్సీ గర్ల్స్ హాస్టల్ ,





బాయ్స్ హాస్టల్ పరిధిలో పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ నీ తప్పక పాటించాలని, సరిపోయినంత మొత్తం లో వంట చేయవలెనని, పరిశుభ్రత పాటించాలని, రుచికరంగా భోజనం తయారు చేయాలని అక్కడ ఉన్న సిబ్బందికి వార్డెన్ లకి తెలియజేయడం జరిగినది.

## పుట్టగొడుగుల శిక్షణ అందిస్తున్న కోఆర్డినేటర్ శివను సన్మానించిన ముస్లిం హెల్పర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ బాబా

**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం గ్రామంలో బీసీ కమిటీ హాల్ లో పుట్టగొడుగులు ఉచిత శిక్షణ అందిస్తున్న కోఆర్డినేటర్ శివ,కి సన్మానం చేసిన మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా, మహేశ్వరం గ్రామంలో బీసీ కమిటీ హాల్లో యూనియన్ ఆర్ సిటీ ముచింతల్ స్వర్ణ భారత్ ట్రస్ట్ జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ మరియు మల్లారెడ్డి, ఇన్స్టిట్యూటెన్స్ వారి సౌజన్యంతో పుట్టగొడుగుల పెంపకం ఉచిత శిక్షణ శిబిరంలో ఏడవ రోజు భాగంగా యూనియన్ అర్సిటీ ముచింతల్ కోఆర్డినేటర్ శివ, ని మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా, సన్మానించడం జరిగింది.

శివ, మాట్లాడుతూ శిక్షణ శిబిరంలో పొందుతున్న వారందరూ 10 రోజులు పూర్తిగా సమయానికి వచ్చి ఇంకా బాగా నేర్చుకొని మంచి ప్రయోజకులు కావాలని తమ తమ సొంత వ్యాపారాలు నిర్మించుకొని దినదిన అభివృద్ధి చెందాలని తమ సంస్థ ఎప్పటికప్పుడు మీకు సహాయ సహకారాలు అందిస్తుందని ఎలాంటి



ఇబ్బందులు ఉన్న సందేహాలు ఉన్న నాకు తెలియ జేయాలని అందరూ ప్రయోజకులు కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మాస్టర్ చంద్రమోహన్,శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో, దేశంలో అభివృద్ధి సాధ్యమని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ బీఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లు బుద్దోళ్ల కావ్య శ్రీ రాములు, శైలజ వినోద్ కుమార్, మహిళలు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనతో





సంతృప్తిగా ఉన్నారని వివరించారు. రాష్ట్రంలో జనరంజకమైన ప్రజాపాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, ఉచిత బస్సు ఉచిత కరెంటు, విద్యా ఆరోగ్య, నిరుపేదలకు ఇంద్రమ్మ ఇల్లు వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మును ముందు మరికొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మెనూ చార్జీలు పెంపు సంతోషకరం

**-బీజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల చదువు కోసం మెనూ చార్జీలను పెంచడం ఎంతో ఉపయోగకరమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ బీ.శరత్ చంద్ర అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్సీ ప్రభుత్వ కళాశాలలో పెరిగిన మెను ఛార్జీల గురించి విద్యార్థులకు, వారి తలిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ రామకృష్ణ మెను చదివి వారికి వినిపించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. కష్టపడి చదువుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం మెనూ చార్జీలను పెంచడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ ప్రియాంక, ఏఈఈ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులకు స్పోర్ట్స్ లివింగ్ ప్రోగ్రాంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్న సిఐ వెంకటేశ్వర్లు

**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండల కేంద్రంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ వెంకట్, ఆధ్వర్యంలో విద్యార్థులతో వేగం కన్నా ప్రాణం మిన్న, ఆరోగ్యమే మహాభాగ్యం, మన ఆరోగ్యం మరియు కుటుంబం బాగుంటనే మనం విజేతలు సాధించగలుగుతామని శ్రీ చైతన్య విద్యాసంస్థలు నిర్వహించే స్పోర్ట్స్ లివింగ్ ప్రోగ్రాంలో సేఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా నిర్వహించే క్యాంపులో ఏజీఎం సతీష్ తెలిపారు, వేగం కంటే ప్రాణం మరియు కుటుంబం ముఖ్యం అని పెద్దలు అన్నట్లుగానే వారి సలహాలు పాటిస్తూ రవాణా విషయంలో ప్రతి ఒక్కరు అశుద్ధి వహించకుండా జాగ్రత్తలు పాటించమని పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్, అన్నారు, మన కుటుంబం మరియు సమాజంను కాపాడుకోవాల్సిన బాధ్యత మన చేతుల్లోనే ఉందని విద్యార్థులకు తెలియజేయడానికి మహేశ్వరం శ్రీ చైతన్య వ నిర్వాహకులు టాపిక్ అవగాహన సదస్సు నిర్వహించారు, మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు, పాల్గొని విద్యార్థులకు అమూల్యమైన సూచనలను అందజేశారు కుటుంబం సంతోషంగా ఉండేందుకు రవాణా పరంగా తీసుకోవాల్సిన సలహాలు సూచనలు ఇచ్చారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ , అకాడమిక్ డోన్ శ్రీనివాసులు పోలీసు బృందానికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఎం రవీందర్ రెడ్డి కోఆర్డినేటర్ జితేందర్, ఏడి ప్రమోద్ మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు, గమనిక ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులకు మరుగు ఉపాధ్యాయులకు ట్రాఫిక్ నియమాలకు పాటించిన ప్రయాణికులకు విశ్వగుప్తం ఇచ్చి వారి అమూల్యమైన ప్రాణాలు విలువలను తెలియజేశారు.

## దత్తాత్రేయ జయంతిలో పాల్గొన్న బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** దత్తాత్రేయుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ అన్నారు. దత్తాత్రేయ జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్ పూర్ లో నిర్వహించిన దత్త జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. దత్తాత్రేయుడు త్రిమూర్తులను మూర్తీభవించినట్లుగా భావిస్తామని వివరించారు. దత్త జయంతిని హిందూవులు అత్యంత పవిత్రమైన పండుగగా భావిస్తారన్నారు. దత్తాత్రేయ జయంతి ఉత్సవం మార్గశీర్ష (అగ్రహాయణం) మాసంలో పూర్ణచంద్రుని రాత్రి (పూర్ణమాసి) నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంత మంచి పూజా కార్యక్రమంలో తమను భాగస్వాములు చేసినందుకు నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవ్ పంతులు, శ్రీనివాస్, పవన్, సాయి, లంకల సాయి రెడ్డి, ఉదయ్, దినేష్, కిరణ్, రమేష్, స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బ్రాహ్మణపల్లి గ్రామంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

### క్రిస్మస్ వేడుక సందర్భంగా పేదలకు బట్టల పంపిణీ కార్యక్రమం

**యాదగిరిగుట్ట (వార్తవేదిక సూర్య) డిసెంబర్ 14:** శనివారం పేద్దలను శాలువాలతో సన్మానం బ్రాహ్మణపల్లి గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆహ్వానించ్చారు శనివారం ఘనంగా బ్రాహ్మణపల్లిలో ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పెండెం సత్యనారాయణ రిటైర్డ్ ప్రదనోపాధ్యాలు హాజరైయ్యారు. ఈ వేడుకలతో బ్రాహ్మణ పల్లిలో పండుగ వాతావరణం నెలకొంది. బ్రాహ్మణ పల్లి సభ్యులు, పెద్దలు పిల్లలతో కలిసి సెలబ్రేషన్‌లో పాల్గొన్నారు. ఈ ప్రీ-క్రిస్మస్ వేడుకల కార్యక్రమంలో హైదరాబాద్‌లోని ప్రఖ్యాత బృందం క్రిస్మస్ పాటలు పాడారు. ఈ సందర్భంగా హాజరైన వారితో పాటు క్రిష్టియన్ సోదరులకు తన హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ సామరస్య విలువలను కలిగి ఉండాలని కోరారు. కుటుంబ సభ్యులతో కలిసి ఈ ఆనందకరమైన సందర్భాన్ని జరుపుకోవడం, సఖ్యత పండుగ స్ఫూర్తిని బలోపేతం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా అధికారులు, సిబ్బంది కూడా ప్రీ-క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.






# ప్రతి నెల మొదటి శనివారం రోజు హనుమాన్ భక్తులచే సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం..

## హిందూ మతంలో హనుమాన్ చాలీసాకి ప్రత్యేక స్థానం ఉంది.

**యాదగిరిగుట్ట వార్తవేదిక సూర్య డిసెంబర్ 14 :** శనివారం ఆలయ పూజారి సరబోజు వెంకటేశ్వర్ల చారి ఆదిత్య చారి ప్రతి నెల మొదటి శనివారం హనుమాన్ భక్తులచే సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు శ్రీ కొత్తపల్లి కృష్ణమూర్తి గుప్తా మరియు భక్త బృందం ఆధ్వర్యంలో సుద్దాల గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలనే సంకల్పంతో ప్రతి శనివారం ప్రత్యేక పూజలు తో పాటు ప్రతి నెల మొదటి శనివారం రోజు హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం చేసి శ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆశీస్సులు పొందే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది కావున భక్తులందరూ ఈ పుణ్య కార్యక్రమములో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొంది సుఖ సంతోషాలతో దీవించాలని కోరుకుంటూ.. శనివారం శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలోని ప్రత్యక్ష పూజలు చేయడం జరిగింది. ఈరోజు అర్చన చేయించిన భక్తులు కొండపల్లి కృష్ణ లక్ష్మి బత్తిని రాజాలు అండాలు కుటుంబ





సభ్యులు. సుద్దాల గ్రామంలో ఈ సందర్భంగా ఆలయ కమిటీ హనుమాన్ భక్తులు కొత్తపల్లి కృష్ణమూర్తి బత్తిని మహేష్ గౌడ్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే బలవంతుడు దీశాలి బలశాలి సుద్దాల భక్తాంజనేయ స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్తులు ఈ సందర్భంగా భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ హనుమాన్ చాలీసా పారాయణం వల్ల మాకు చాలా కష్టాలు తొలగి వ్యాపారంలో కుటుంబంలో వివిధ రకాలైనటువంటి ఇబ్బందులను తొలగి మనసుకు ప్రశాంతత కలిగి చేపట్టిన ప్రతి కార్యక్రమంలో శుభ లాభాలు కలిగాయని పేర్కొన్నారు .

అదేవిధంగా వీలున్నప్పుడల్లా హనుమాన్ చాలీసా పారాయణం చేయడం వల్ల మంచి జరుగుతుందని భక్తులు పేర్కొన్నారు విశేషమైన హనుమాన్ చాలీసా ఉచ్చరణ వల్ల అనేక శారీరక నాడులు ప్రేరేపించబడి మానవ దేహంలో నూతన ఉత్తేజాన్ని ఆరోగ్యాన్ని పొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని పురోహితులు పేర్కొన్నారు.

బత్తినీ రాజు కోసం నాగేష్ నవీన్ గూడ నరసింహ కొండల్ రెడ్డి గడ్డమీది సోమయ్య సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూజారి వెంకటేశ్వర చారి,ఆదిత్య చారి,మాజీ విద్యకమిటి చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,యమగాని వెంకటేష్, రవి,భక్తులందరూ ఈ పుణ్య కార్యక్రమములో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొంది సుఖ సంతోషాలతో దీవించాలని కోరుకుంటున్నామని తెలిపారు.



## నుతన పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవం ఆశీర్వదించిన బత్తిని కుటుంబ సభ్యులు.

**యాదగిరిగుట్ట వార్తవేదిక సూర్య డిసెంబర్ 14:** శనివారం తాళ్లపల్లి విజయలక్ష్మి శ్రీను కుమారుడు కుమార్తె మనస్విని నూతన వస్త్రాలంకరణ ఫంక్షన్ సందర్భంగా కుటుంబ సభ్యులు పాల్గొని ఆశిర్వాదించారు.. చెంగిచెర్ల ఉషోదయా బాంకేట్ హాల్లో జరుగుతున్న విజయలక్ష్మి శ్రీను కుమార్తె ఓనిల అలంకరణ వేడుకకు హాజరై మనస్విని ఆశీర్వదించిన నూతన పట్టు వస్త్రలంకరణకు పలువురు నాయకులు బంధుమిత్రులు హాజరై ఇట్టి కార్యక్రమనికి ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు మరియు అతిథులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామ పెద్దలు ,బంధు మిత్రులు నోముల సురేష్ బతిని రాజాలు శంకరయ్య కిషన్ భాస్కర్ మహేష్ బాలకృష్ణ,అధిక సంఖ్యలో పాల్గొని ఆశీర్వదించారు.





# 8 ఏళ్ల తర్వాత డైట్ చార్జీలు, 16 ఏళ్ల తరువాత కాస్మోటిక్స్ చార్జీల పెంపు

- విద్యార్థుల ఇష్టాలకు తగ్గట్లుగా మెనూ రూపకల్పన
- ప్రభుత్వం విద్యార్థుల చదువు, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించింది
- విద్యార్థులు నిర్దేశిత లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత స్థానంలో ఉండాలి
- జిల్లా కలెక్టర్ హనుమంత రావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా తెలంగాణ గురుకుల పాఠశాల, సర్వేల్ (బాలురు ) నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా విద్యార్థులందరూ కలెక్టర్ కు బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలికారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేల్ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఇప్పుడు పెద్ద ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. మీరుకూడా చక్కగా చదువు కొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాల దిశ గా ముందుకు సాగాలన్నారు. అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు వీలుగా ప్రభుత్వం కామన్ డైట్ ప్లాన్ ప్రారంభించిందని తెలిపారు. చదువుతో పాటు నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించడమే ధ్యేయంగా 8 ఏళ్ల తర్వాత డైట్ చార్జీలు, 16 ఏళ్ల తర్వాత కాస్మోటిక్స్ చార్జీల పెంపు జరిగిందని, మంచి ఆహారం అందిస్తేనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని, దీంతో చదువు మీద మరింత ఆసక్తి కలుగు



తుందని, ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచి, విద్యార్థుల ఇష్టాలకు తగ్గట్లుగా కొత్త మెనూని రూపొందించిందని పేర్కొన్నారు. అన్ని సౌకర్యాలను ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తోందని, వచ్చే అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గత సంవత్సరంలో పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత శాతం సాధించారని, ఈసారి కూడా వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థుల సూచించారు. కష్టంతో ఇష్ట పడి చదవాలని, పూర్తి సిలబస్ పట్ల పట్టు తెచ్చుకోవాలని, నిత్యం ప్రతి సబ్జెక్టును సాధన చేయాలని, ఉత్తమ మార్కులు వచ్చేలా కృషి చేయాలని, ఎంచుకున్న లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని, చదువును ఎట్టి పరిస్థితుల్లోనూ మానేయకూడదని, జీవితంలో ఉన్నత విలువలతో కూడిన లక్ష్యాలను ఛేదించాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు.

పట్టు తక్కువగా ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అభ్యాస దీపికను తప్పనిసరిగా సాధన చేయించి, పూర్తిచేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

అంతకుముందు కొత్త డైట్ మెనూ బోర్డును విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే ఎస్ఓపీ హ్యాండ్ బుక్ ను విడుదల చేశారు.

అన్ని సౌకర్యాలను ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తోందని, వచ్చే అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఈసారి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థుల సూచించారు.

పరిసరాలను, వంట గదిని, కూరగాయలను, సరుకులను పరిశీలించడం జరిగింది. కలెక్టర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో భోజనం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశం, స్థానిక ఎమ్మార్వో కృష్ణ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, తెలంగాణ గురుకుల విద్యాలయ సంస్థ డిప్యూటీ సెక్రటరీ ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి వేడుకలు

**వలిగొండ డిసెంబర్ 14 (వార్తావేదిక సూర్య):** తెలంగాణ మలిదశ ఉద్యమకారులు స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి 52వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో జిట్టా అభిమానులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని



ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ, చిలుగూరి సత్తిరెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, కంకల కిష్టయ్య, నానాచర్ల రమేష్, మస్కు నరసింహ, బొల్లు శ్రీనివాస్, బత్తిని రవీందర్, కంకల శ్రీనివాస్, కొండూరు సుదర్శన్, కొండూరు పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేంద్రీయ విద్యాలయ 62వ ఆవిర్భావ దినోత్సవం

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్త వేదిక సూర్య)** భువనగిరి కేంద్రీయ విద్యాలయ 62వ ఆవిర్భావ దినోత్సవం, 8వ వార్షిక క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ మనోహర్ రావు, అతిథులు డా. రాజ్‌కుమార్, మితిన్ రాజ్, కరణ్ హాజరయ్యారు. ప్రిన్సిపాల్ చంద్రమౌళి ఆధ్వర్యంలో గార్డ్ ఆఫ్ ఆనర్‌తో ఈ వేడుక ప్రారంభమైంది. అనంతరం జెండా ఆవిష్కరణ దీపప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన స్వాగత నృత్యం మరియు దేశభక్తి గీతం "భారత కా స్వర్ణిమ్ గౌరవ్" కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" అనే నృత్యాన్ని ప్రదర్శించి భారతదేశ వైవిధ్యాన్ని ప్రతిఫలించారు.

క్రీడా దినోత్సవం విద్యార్థుల క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించడానికి వేదికగా నిలిచింది. మార్చ్ పాస్ట్, టార్చ్ బేరింగ్ వేడుక, మాస్ డ్రిల్,






అక్రోబాటిక్స్, మరియు యోగ ప్రదర్శనలు విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తెచ్చాయి. వివిధ క్రీడా పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు పురస్కార ప్రదానోత్సవం లో బహుమతులను ముఖ్య అతిథి అందజేశారు, ఇది ప్రతిభావంతులను మరింత ప్రోత్సహించింది. ఈ కార్యక్రమం పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థులను ఒక్కటిగా కలిపింది.

## 16న ప్రజావాణి రద్దు

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):** ఈ నెల 15,16 వ తేదీలలో టీజీపీఎస్సీ గ్రూప్- 2 పరీక్షల నేపథ్యంలో ఈనెల 16 సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఒక ప్రకటన లో తెలిపారు. ప్రజలు దీనిని గమనించి కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ కోరారు.

## బీర్ల ఐలయ్య సానుకూల స్పందన

**ఆత్మకూర్ (ఏం) డిసెంబర్ 15 (వార్త వేదిక సూర్య)?:** ఆత్మకూర్ నుండి చిన్న గూడెం వెళ్లే బిక్కేరు వాగు మధ్యలో నిరంతరం నీరు నిల్వ ఉండడం వల్ల అక్కడి నుంచి కాలినడకన మరియు ద్విచక్ర వాహనల పై వెళ్లే వాళ్ళు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అక్కడి రైతులు,ప్రయాణికులు మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగానీ మల్లేశం గౌడ్ ఆధ్వర్యం లో గత కొద్ది రోజుల క్రితం



మండల కేంద్రానికి విచ్చేసిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య కు కాంక్రిట్ బెడ్ వేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ ఈ రోజు ఎ ఈ ని పంపించడం జరిగింది వారు నివేదిక వేసి అతి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు రైతులు పాశం అనంత రెడ్డి,నరేష్ రెడ్డి, తొండల యాదయ్య,కందారపు వీరస్వామి,లోడి నర్సయ్య, మల్గ శ్రీశైలం,కోరే కేతమ్మ తొండల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట నర్సింగ్ రావు

**భూదాన్ పోచంపల్లి డిసెంబర్ 14, (వార్త వేదిక సూర్య)** విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఎమ్మెల్సీ బలుమూరి వెంకట నర్సింగ్ రావు అన్నారు . శనివారం భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలో మహాత్మ జ్యోతిబాపూలే మలక్ పేట, కార్వాన్ బాలుర గురుకుల పాఠశాలలో హైదరాబాద్ సిఐడి భాగం డిఐజి నారాయణ నాయక్ తో కలిసి మెనూ లాంచింగ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎనిమిది లక్షల విద్యార్థులకు 470 కోట్ల అదనపు బడ్జెట్ పెంచడం జరిగిందని తెలిపారు . రాష్ట్రంలో మొదటి ధ ఫాలో 28 ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్ ,రెండో విడతలో 26 స్కూల్ ,రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు . 8 సంవత్సరాల తర్వాత డైట్ 16 సంవత్సరాల తర్వాత కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు . ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచి విద్యార్థుల ఇష్టాలకు తగ్గట్టుగా కొత్త మెనూ రూపొందించిందని అన్ని సౌకర్యాలను ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తుందని , విద్యార్థులు సద్విని చేసుకోవాలని కోరారు . ప్రభుత్వ పాఠశాలలో కరెంటు బిల్లుల భారం అవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు . అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి . ఎమ్మెల్సీ బల్మూరి వెంకట నర్సింగ్ రావు సిఐడి విభాగం డిఐజి నారాయణ నాయక్ , అధికారి శంభు లింగం తదితరులు శాలువా మెమం టో లతో ఘనంగా సత్కరించారు . అనంతరం గురుకుల పాఠశాలలో సహపంక్తి భోజనాలు చేశారు . గురుకుల పాఠశాలను సందర్శించి సంతృప్తి




వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కె. వెంకటరావు , ఏటీపీ కే. శ్వేత , డి డబ్ల్యూ వి .లక్ష్మి , ఉపాధ్యాయ బృందం , తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .

### విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

### డిస్టిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి కె . ధనంజయ

విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని డిస్టిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి కే. ధనంజయ అన్నారు. గురువారం భూధాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలోని మహాత్మ



జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో డైట్ మరియు కాస్మెటిక్ ఛార్జీలు పెంచిన సందర్భంగా మెను ప్రారంభోత్సవం చేశారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. గురుకుల పాఠశాల హాస్టల్లో ఉన్న సౌకర్యాలను వినియోగించుకుని 100% ఉత్తీర్ణత సాధించాలని అన్నారు . విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు.

విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నాగభూషణాచారి, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ వసంత, డిప్యూటీ వార్డెన్ వెంకటేశం అధ్యాపకులు ,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు .




# ఓపెన్ యూనివర్సిటీ ది విద్యార్థులు ఐడి క్రియేట్ చేసుకోవాలి

**- డాక్టర్ గంజి రమేష్ స్టడీ సెంటర్ కో- ఆర్డినేటర్**



**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్తా వేదిక సూర్య):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు ఆన్లైన్లో ఏబిసి ఐడి క్రియేట్ చేసుకోవాలని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేష్ కోరారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ యుజిసి నిబంధనల ప్రకారము 2021, 2022, 2023 విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు పొందిన విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా ఏబీసీ ఐడీ పొందాలని ఆయన సూచించారు. ఐడి క్రియేట్ కోసం అడ్మిషన్ నెంబరు, మొబైల్ నెంబర్, ఆధార్ కార్డు, పాన్ కార్డులు ఉపయోగించాలని న్నారు. 2024 డిసెంబర్ నెలలో 14, 15 తేదీలలో జరగాల్సిన కాంటాక్ట్ తరగతులు టిజి పీఎస్సీ గ్రూప్ II పరీక్షలు జరుగుతున్న కారణంగా ఓపెన్ యూనివర్సిటీ తరగతులు రద్దు చేసామని ఆయన తెలిపారు. తరగతుల నిర్వహణ తదుపరి షెడ్యూల్ ను త్వరలో ప్రకటిస్తామని అన్నారు.

ఇతర వివరాలకు ఓపెన్ యూనివర్సిటీ వెబ్ సైట్ను, లేదా భువనగిరి స్టడీ సెంటర్ ఇంచార్జీ బొజ్జా బాలయ్య 9000590545 పోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

# జిట్టా బాలకృష్ణరెడ్డి జయంతి వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 14, (వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలో నేతాజీ చౌరస్తా వద్ద జిట్ట అభిమానుల ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు భువనగిరి ముద్దుబిడ్డ జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు . ఆయన చిత్రపటానికి పూలమాలలు



వేసి ఘన నివాళులర్పించారు . ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో నాయకులు రామిడి యాదిరెడ్డి , కొమ్ము భానుచందర్ , రామిడి నరేందర్ రెడ్డి , కొట్టం కరుణాకర్ రెడ్డి , చింతల శ్రీశైలం , వంగేటి జంగారెడ్డి, బాలం రామకృష్ణ , కాసుల సుధాకర్ గౌడ్ , చేరాల నిఖిల్ , గంగాదేవి లింగస్వామి , శ్రీను , శై ని సతీష్ , చెరుకు సాయి , శ్యామ్, సామల భరత్ రెడ్డి , బాలమోణి నవీన్ , వికాస్ యాదవ్ , అజయ్ కుమార్, భాను , ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు .

# లోక్ అదాలత్‌లో 320 కేసుల పరిష్కారం

**- సీనియర్ సివిల్ జడ్జి ఏం ఉషశ్రీ**

**రామన్నపేట: డిసెంబర్ 14 (వార్త వేదిక సూర్య):** రామన్నపేట లో నేషనల్ లోక్ అదాలత్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ శిరీష మాట్లాడుతూ భారత దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నేషనల్ లోక్ అదాలతో వివిధ రకాలైన కేసులు బ్యాంకు, బిఎస్ఎన్ఎల్, క్రిమినల్ ,సివిల్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఫ్రీ లిటిగేషన్ ,అనేక రకాల కేసులు లుక్ అదాలత్ ద్వారా



ప్రజలలో వచ్చే లిటిగేషన్స్ 320 పరిష్కారమయ్యాయని వారు అన్నారు .ఈ సందర్భంగా వచ్చిన క్లైంట్ లకు పండ్ల ను పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, జినుకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంతు గౌడ్ లింగయ్య, సత్తయ్య ,మామిడి వెంకటరెడ్డి శ్రవణ్ కుమార్ బర్ల డేవిడ్, నకిరేకంటి మొగులయ్య, యాదాసు యాదయ్య, రమేష్, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై మల్లయ్య , కోర్టు సూపరిండెంట్లు నారగోని గంగాభవాని, బాలగోని శివరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారంలో జిల్లాలోనే మొదటి స్థానం

## లోక్ అదాలత్ లో 1,319 కేసులు పరిష్కారం

**చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి మహతి వైష్ణవి**

**చౌటుప్పల్, డిసెంబర్ 14 (వార్తా వేదిక సూర్య):** లోక్ అదాలత్ ద్వారా పెద్ద మొత్తంలో కేసులను పరిష్కరించి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచినట్లుగా చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహతి వైష్ణవి తెలిపారు. చౌటుప్పల్ కోర్టులో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ లో 1,319 వివిధ రకాల కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి మహతి వైష్ణవి మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో కేసులు పరిష్కరించబడడానికి సహకరించిన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్



గౌడ్, ఉపాధ్యక్షులు తాడూరు పరమేష్, కోర్టు సుపండెంట్ నరేష్, పర్సనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాజా నిజాముద్దీన్, ఏజిపి మక్తాల నరసింహ గౌడ్, న్యాయవాదులు అల్లి స్వాతి, గంగాదేవి రవీందర్, చామట్ల జంగయ్య, దేశపోయిన శ్రీశైలం, ఎండి ఖయ్యూం పాషా తదితరులతో పాటు పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.






# విద్యార్థులను ప్రపంచంతో పోటీపడేలాగా తీర్చిదిద్దాలి

**విద్యార్థుల శారీరక, మానిషిక దృఢత్వానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**చౌటుప్పల్, డిసెంబర్ 14 (వార్తా వేదిక సూర్య):** గురుకుల పాఠశాలలో విద్యార్థులను ప్రపంచంతో పోటీపడేలాగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధ్యాపకులకు సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా, మునుగోడు నియోజకవర్గం లోని చౌటుప్పల్ పట్టణంలో ఉన్న తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని శనివారం గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండర్ నగిరేల శుభం ప్రకాష్ తో కలిసి ఎమ్మెల్యే



రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు.
గురుకుల పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మెస్ చార్జీల పెంపు డిమాండ్ ఎప్పటినుండో ఉన్నదని, దానిని మా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఆరోగ్యం బాగుండాలంటే మంచి ఆహారం తీసుకోవాలని, ప్రతి విద్యార్థికి శారీరక, మానసిక దృఢత్వం అవసరమన్నారు. మన పిల్లల్ని మనం ఇంట్లో ఎలా చూసుకుంటామో హాస్టల్లో ఉండే పిల్లల్ని కూడ సిబ్బంది అలాగే



చూసుకోవాలన్నారు. ప్రపంచంతో పోటీపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని అధ్యాపకులకు సూచించారు. అధ్యాపకులు, సిబ్బంది తమ విధులను కచ్చితంగా అంకితభావంతో నిర్వర్తించాలన్నారు. ప్రభుత్వం విద్యా, వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి ఒక్కరు లక్ష్యసాధన కోసం కష్టపడి చదివి, తల్లిదండ్రులకు, ఈ ప్రాంతానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు. అనంతరం విద్యార్థినులు, వారి



తల్లిదండ్రులతో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హాస్టల్లో భోజనం చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారికి పెడుతున్న భోజనం గురించి, ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. గ్రేహౌండ్స్ కమాండర్ శుభం ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, మండల విద్యాధికారి గురువారావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సరోజమ్మ, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్ తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు, పేరెంట్స్, సిబ్బంది పాల్గొన్నారు.









# సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విమల వెంకటేశ్వర్లు**

**మోటకొండూరు/వార్తా వేదిక సూర్య):** సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వ పాఠశాలలో, హాస్టల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయక చర్యలు తీసుకుంటుందని మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్‌లు అన్నారు. వారు శనివారం మోటకొండూర్ మండల కేంద్రంలోని మహత్మ జ్యోతి బా పూలే బాలికల గురుకుల పాఠశాలలో ఇటీవల ప్రభుత్వం పెంచిన డైట్ కాస్మోటిక్ చార్జీల చార్ట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి గృహాలు పేద విద్యార్థులకు వరం అని, పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా డైట్ , కాస్మోటిక్ చార్జీలు ప్రభుత్వం పెంచిందని తెలిపారు.ఆలేర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ తండ రంగయ్య, మాజీ జడ్ పి టి సి లు కోంతం మోహన్ రెడ్డి,గంగాపురం మల్లేష్, మాజీ ఎం పి టి సి బాల్ద రామక్రిష్ణ, భూమండ్ల శ్రీనివాస్,జూకంటి మధు, సూపరింటెండెంట్ యశోద ,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తాడూరి వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి - లక్ష్మీ దంపతులు

**చౌటుప్పల్, డిసెంబర్ 14 (వార్తా వేదిక సూర్య):** హైదరాబాద్ మన్సురాబాద్‌లోని కేబీఆర్ కన్వెన్షన్‌లో శనివారం జరిగిన చౌటుప్పల్ మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షుడు తాడూరి వెంకట్ రెడ్డి - మాలతి దంపతుల కుమారుడు అభినవ్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకుడు చింతల రవీందర్ రెడ్డి - సునీత దంపతుల కూతురు సుప్రియ రెడ్డిల వివాహ వేడుకలలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి - లక్ష్మీ దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు ఈ వివాహ వేడుకల కార్యక్రమంలో మున్సిపల్ ఛాంబర్స్ రాష్ట్ర (చౌటుప్పల్) చైర్మన్ వెన్ రెడ్డి రాజు, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ కర్నే ప్రభాకర్, యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, మదర్ డైరీ మాజీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, విశ్రాంత ఆర్డీఓ యాదిరెడ్డి, మాజీ ఎంపీపీ వెలుగ సుజాత రాజశేఖర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెల్గ రాజశేఖర్ రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయ



కులు, అధికారులు, బంధువులు, తాడూరి వెంకట్ రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అదేవిధంగా హైదరాబాదులోని పనామా వద్ద చౌటుప్పల్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుర్కంటి వెంకట్ రెడ్డి కి చెందిన నూతన గృహప్రవేశ వేడుకలలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి-లక్ష్మీ దంపతులు పాల్గొన్నారు.

# వీధి నాటకాల ద్వారానే పాలకుల డొల్లతనం బట్టబయలు

**పిఎ దేవి, సామాజిక కార్యకర్త,మాజీ ప్రజానాట్య మండలి మాజీ రాష్ట్ర కార్యదర్శి.**

**చౌటుప్పల్ డిసెంబర్ 14 (వార్తా వేదిక సూర్య):** ప్రజానాట్య మండలి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో చౌటుప్పల్ లో సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన షాట్‌లో ఆమె శనివారం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ

ప్రజానాట్య మండలి నిర్వహించే వీధి నాటకాల ద్వారానే పాలకుల డొల్లతనం బట్టబయలు అవుతుంది సామాజిక కార్యకర్త, ప్రజానాట్య మండలి మాజీ రాష్ట్ర కార్యదర్శి పిఎ దేవి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో పరిపాలించిన పాలకులు, నేడు పరిపాలిస్తున్న పాలకులు అభివృద్ధి మాట మర్చిపోయి అసెంబ్లీ సాక్షిగా తిట్టుకోవడానికే సరిపోతుంది అని వారు అన్నారు. అదేవిధంగా ప్రశ్నించే గొంతులను నొక్కేసే ప్రయత్నం పాలక ప్రభుత్వాలు చూస్తున్నాయి అని వారు అన్నారు. అదేవిధంగా గ్రామీణ స్థాయి కళలు అంతరించి పోయి బడా కార్పొరేట్ శక్తులు కలలపై ప్రభావం చూపే విధంగా కార్పొరేట్ స్థాయిలో సంస్కృతిని సాంప్రదాయాన్ని దెబ్బ తీసే విధంగా సినిమాలు తీస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు ఇలాంటి అశ్లీల




వినోదాన్ని ఇచ్చే సినిమాలను రద్దు చేయకుండా పరిమిషన్లు ఇచ్చి ప్రజలను యువతను నాశనం చేస్తున్నారని వారు అన్నారు. ప్రజలు చైతన్యవంతమై ప్రజా కలలను ప్రోత్సహించాలని వీధి నాటకాలను బలపరిచే విధంగా కలలను ఆదరించాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, కాకం ఆంజనేయులు, ప్రజానాట్యమండలి మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు అవ్వారు గోవర్ధన్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటేపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, మద్దూరి ఐలయ్య,దేశపాక రవి తదితరులు పాల్గొన్నారు.



# జై గౌడ్ జాతీయ అధ్యక్షుడు వట్టికూటి రామారావు గౌడ్‌ని సన్మానించిన జైగౌడ్ ఉద్యమ నాయకులు

**హైదరాబాద్,డిసెంబర్14(వార్త వేదిక సూర్య):** భరత మాత ముద్దుబిడ్డ బహుజన రాజ్య స్థాపనకు ఆద్యుడు స్ఫూర్తి సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ చరిత్రను పరాయి దేశం గుర్తించిన పుట్టిన గడ్డ ఇక్కడి ప్రభుత్వాలు గుర్తించకపోవడం బాధాకరం అందుకే ఇప్పటికైన చరిత్రను CBSE సిలబస్‌లో పెట్టాలని ఢిల్లీ స్థాయిలో గౌడ నాయకులను ప్రభుత్వ పెద్దలను కలిసి తిరిగి వచ్చిన జైగౌడ్ ఉద్యమ జాతీయ అధ్యక్షులు పాపన్న ను గుండెలో పెట్టుకుని 18 సంవత్సరాల నుండి తన భుజ స్కందాలపై మొస్తున్న డా,వట్టికూటి రామారావు గౌడ్ ను శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో శాలువ కప్పి సన్మానించిన ఆహ్వానించారు జైగౌడ్ ఉద్యమ నాయకులు.






### పలువురి పరామర్శించిన

# ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట: డిసెంబర్ 14 (వార్త వేదిక సూర్య)**
రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన గంజి భాస్కర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుడంగ వారిని పరామర్శించి, అనారోగ్యంతో భాదపడుతు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అంకెం మురళి గారిని పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సర్నేనిగూడెం గ్రామానికి చెందిన బర్మ లింగస్వామి, యాదమ్మ ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోపణలు అవాస్తవం

**చౌటుప్పల్ , డిసెంబర్ 14, (వార్తా వేదిక సూర్య):**
డాక్టర్ శిల్ప గైనకాలజిస్ట్ తన పై చేసిన ఆరోపణలు అవాస్తమని చౌటుప్పల్ ఇంచార్జ్ మెడికల్ సూపరింటెండెంట్ కమ్యూనిటీ సెంటర్ డాక్టర్ రాజగోపాల్ శనివారంలో ఒక ప్రకటనలో తెలిపారు . చౌటుప్పల్లో డాక్టర్ అలివేలు అనంతరం 2024 అక్టోబర్ 7న సూపరింటెండెంట్ గా బాధ్యతలు తీసుకున్నానని పేర్కొన్నారు , ఆ పదవిని దక్కించుకోవాలని కక్షతో నాపై పరోక్ష దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సదర్ డాక్టర్ను మనోవేదనకు గురి చేయలేదని అసభ్యంగా అవమానకరంగా మాట్లాడలేదని తెలిపారు . ఆమె రెగ్యులర్ గా లీవ్ పెట్టడం వల్ల వీక్లీ ఆఫ్ తీసుకోవడం వల్ల మిగిలిన డాక్టర్లు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు . డాక్టర్ శిల్పా గారి బ్రదర్ అని ఫోన్ చేస్తూ నన్ను బెదిరించారని మా సిస్టర్ ని ఏమి అడిగినా మీరు ఇబ్బంది పడతారు అంటూ బెదిరింపు ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు . ఈ విషయమై ఆయనపై రిజిస్టర్ కు ఫిర్యాదు చేశానని , కేసు విచారణ పూర్తి అయిన అనంతరం బేదిరించిన ఆధారాలను అందిస్తానని తెలిపారు. పదవుల కోసం అర్రులు దాచే కొద్దిమంది వ్యక్తులు గతంలో చాలా అక్రమ కేసులు బనయిస్తున్నారని ఆరోపించారు . సంబంధిత శాఖ ఉన్నత అధికారులకు పూర్తి ఆధారాలను అందజేస్తానని , పేర్కొన్నారు. నమోదైన కేసు కు సహకరిస్తానని, పోలీసులకు పూర్తి ఆధారాలను సమర్పిస్తానని తెలిపారు . విచారణలో ఆధారాలతో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. సదరూ డాక్టర్ను నేను మనోవేదన కు ఇబ్బందులకు గురి చేయలేదని ఆయన స్పష్టం చేశారు .

# అర్వత్ మసీదుకు అభివృద్ధి నిధులు మంజూరు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల డిసెంబర్ 14 (వార్తా వేదిక సూర్య):**
జగిత్యాల పట్టణ అర్ఫాత్ మజీద్ (ధరూర్ క్యాంప్ మస్జిద్ )అభివృద్ధి పనులకు గతంలో 4 లక్షలు ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరు చేయగా శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ 3,72,593 రూపాయల చెక్కును ఆర్ఫాత్ మజీద్ వద్ద మజీద్ కమిటీ సభ్యులకు



శనివారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మజీద్ కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, కౌన్సిలర్స్ జుంబర్తి రాజ్ కుమార్, రాం మోహన్, నాయకులు సుల్తాన్ ఉద్దీన్ అహ్మద్, దుమ్మల రాజ్ కుమార్,మైనార్టీ నాయకులు,మజీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ని కలిసిన జగిత్యాల టీఎన్జీవో కార్యవర్గం

**జగిత్యాల డిసెంబర్ 14 (వార్తా వేదిక సూర్య):**
టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం టీఎన్జీవో నూతన కార్యవర్గం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమారును ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పుష్పగుచ్చం అందించి మర్యాదపూర్వకంగా



కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉద్యోగులకు సంబంధించి పెండింగ్ డీఏలు మంజూరు మరియు పిఆర్సి అమలు, సిపిఎస్ రద్దుచేసి పాత పింఛన్ విధానం అమలుచేయుట, ఎంప్లాయిస్ హెల్త్ స్కీం అమలు వంటి ఉద్యోగుల ప్రయోజనాల గురించి ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సాహెద్ బాబు, సహాధ్యక్షులు మహమూద్, ఉపాధ్యక్షులు రవిందర్, సంయుక్త కార్యదర్శులు రాజేందర్, మమత, సుగుణాకర్, మధుకర్, భువనేశ్వర్, హరిప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

### శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో

# అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

**చౌటుప్పల్ డిసెంబర్ 14 వార్తా వేదిక సూర్య.** చౌటుప్పల్ శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో శనివారం అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాముల నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో భాగంగా 24వ రోజు శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో కార్యక్రమం శ్రీ సాయిదుర్గా వీల్స్ జోన్ దుర్గ బాబు జై గణేష్ బాబు శివదుర్గ ప్రసాద్ పాపా నాయుడు ఉడుగు శ్రీకాంత్ గౌడ్ మరియు కోయాడకాడి అనురాధ మహేష్ దంపతులు అన్నప్రసాదం నిర్వహించడం జరిగింది వారికి వారి కుటుంబానికి అష్ట ఐశ్వర్యాలు ఆయురు ఆరోగ్యాలు ప్రసాదించాలి కోరుతూ అయ్యప్ప స్వామినీ మనసారా కోరు కుంటున్నాం ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వాహకులు తొర్పునురి నరసింహ గౌడ్ సన్నిధానం గురుస్వాములు చెరకు అశోక్ గౌడ్ చెవగొని మహేష్ గౌడ్ ఐతగొని శ్రీను గౌడ్ సొవ్వాజు మల్లేష్ చారి కల్లెం నాగరాజు గౌడ్ బత్తుల మల్లేష్



గౌడ్ మారగొని గణేష్ గౌడ్ పాశం భరత్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ మలిగె రవి దేశగొని రాజు ఉప్పుగుల శ్రీశైలం గౌడ్ మేకల అనిల్లి సన్నిధానం స్వాములు మీసాల శ్రీకాంత్



చెరకు రాకేష్ గౌడ్ మార్గం శేఖర్ మోహన్ కృష్ణ మాదగోని స్వామి ఆందోజు సన్నిద్ చారి హర్ష గౌడ్ అప్పిడి శేకర్ రెడ్డి శ్రవణ్ రవితేజా మరియు సన్నిధానం స్వాములు పాల్గొన్నారు.






# గురుకుల పాఠశాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.**

**హాస్టల్లో పాఠశాలలో విద్యార్థులకు కొత్త ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**జగిత్యాల డిసెంబర్ 14 (వార్త వేదిక సూర్య):**
జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కొత్త డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనీ,పాఠశాలను, వంట






గదినీ పరిశీలించి,హాస్టల్ రోజువారీ డైట్ గైడ్‌ను ఆవిష్కరించారు. అనంతరం క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మెమొంటోలు అందజేసి,విద్యార్థులు,పేరెంట్స్ తో కలిసి బొజనం చేసి విద్యార్థులతో భోజనంజగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ చేశారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ...
గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన గురుకులాలు విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమం ,నాణ్యమైన వసతి సదుపాయాలు కల్పించాలని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యమైన వసతి, సౌకర్యాలు బొజనం కల్పించాలని ఉద్దేశం తో 100 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయగా చల్ గల్ లో ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బొజనం అందించాలని 40 శాతం డైట్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రికి విద్యార్థుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.
ఎంపిసీ కోరగానే జిల్లాకి నవదోయ పాఠశాల కూడా మంజూరు అయింది అని గుర్తు చేశారు. కాస్మోటిక్ చార్జీలు 75 నుండి 275 పెంచిన ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులకు విద్య తోపాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు చాలా ముఖ్యమని సంజయ్ కుమార్ తెలిపారు.
కొన్ని సమస్యలు ఉన్నాయని దృష్టికి వచ్చిందని త్వరలో వాటిని పరిష్కరిస్తామని అన్నారు. 8 లక్షల మంది పిల్లలకు 480 కోట్ల ను కేటాయించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి,స్పెషల్ ఆఫీసర్ డా.నరేష్, ప్రిన్సిపాల్ చైతన్య,మాజీ సర్పంచ్‌లు చెరుకుజాన్, గంగన్న,నాయకులు నక్క ఇంద్రయ్య,నక్కల రవీందర్ రెడ్డి,ఏలేటి రాజీ రెడ్డి,సత్తి రెడ్డి, పురీపాటి రాజీ రెడ్డి,చంద్ర రెడ్డి,మాజీ సర్పంచ్ బోనగిరినారాయణ,సుధాకర్ ,బాపు రెడ్డి, ప్రభాత్ సింగ్ ఠాగూర్,వంశి,యం ఏ అరిఫ్,రాజేష్, నాయకులు, విద్యార్థుల తల్లి దండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

### పట్టణంలో 31వ వార్డులో 10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు

# భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల డిసెంబర్ (వార్తా వేదిక సూర్య):**
పట్టణంలోని 31 వార్డులో శనివారం అభివృద్ధి పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 50 లక్షల మజిద్ బకాయి బిల్లులు మంజూరు చేశాం. ప్రజల భాగస్వామ్యం తోనే పట్టణం అభివృద్ధి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని ఆయన ప్రజలకు సూచించారు.
టెండర్ వేసి కాంట్రాక్టు చేయని కాంట్రాక్టర్ లకు నోటీస్ ఇవ్వాలని పనులు అయ్యే విధంగా చొరవ తీసుకోవాలని కమిషనర్‌కు సూచించారు... ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి ,స్థానిక కౌన్సిలర్ అజార్, AE శరన్, ముజీబ్, దుమాల రాజ్ కుమార్, అరిఫ్,అహమ్మద్,, షకీర్, ఫిరోజ్, కుతుబ్, ఖలీం, యసర్,సుభాన్,కౌన్సిలర్ లు రాము,పిట్ట ధర్మరాజు,కూతురు రాజేష్,నాయకులు డిష్ జగన్,కూతురు శేఖర్, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



### విద్యాశాఖలోని సమగ్ర శిక్ష మన రాష్ట్రంలో

# విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నది

**సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ**

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 14(వార్తా వేదిక సూర్య):**
సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీని వెంటనే నిలబెట్టుకోవాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముందు తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న 5వ రోజు నిరవధిక సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 19 వేల మంది ఉద్యోగులు 5 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. విద్యాశాఖలోని సమగ్ర శిక్ష మన రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నదని. ఈ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగ ,కార్మికులను రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, మరియు రాత పరీక్ష ద్వారా జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఉన్న కమిటీ చే ఇంటర్వ్యూలలో కనబరిచిన ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసి వివిధ స్థాయిలలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. గత 18 సంవత్సరాల నుండి సర్వ శిక్ష ఉద్యోగులు పాఠశాల విద్య అభివృద్ధి కోసం



వారి నైపుణ్యాన్ని మరియు కృషిని అందిస్తున్నారని. వీరిలో చాలామంది ఆర్థికంగా వెనుకబడిన పేద కుటుంబానికి చెందినవారు ఉన్నారని. పే స్కేల్ వర్తింపచేయాలని, ప్రతి ఉద్యోగి కి జీవిత బీమా 10 లక్షలు ,ఆరోగ్య బీమా 10 లక్షలు సౌకర్యం కల్పించాలని, పదవి విరమణ చేస్తున్న వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ కింద 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి హనుమకొండ సభలో ఇచ్చిన హామీ ప్రకారం సర్వ శిక్ష ఉద్యోగుల ను వెంటనే రెగ్యులైజేషన్ కు కావలసిన చర్యలను చేపట్టాలని అనేకమార్లు ముఖ్యమంత్రిని వివిధ రాష్ట్ర, జిల్లా అధికారులకు విన్నవిం చినప్పటికీ వారి నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో డిసెంబర్ 10 నుండి నిరవధిక సమ్మె చేస్తామని రాతపూర్వకంగా సమ్మె నోటీస్ ఇచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించ లేదని అన్నారు.
ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే సమ్మెలోకి వెళ్ళామని, తక్షణం ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించి సమస్య పరిష్కారానికి చొర చూపాలని, లేనియెడల సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వారు చేస్తున్న పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మెలుగురి కృష్ణ, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని రాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్ల మహేష్, సిఐటియు జిల్లా నాయకులు పి.సత్యనారాయణ వివిధ కేటగిరిల ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.



# బచ్చలమల్లి ట్రైలర్ అదిరిపోయింది-నాని

హీరో అల్లరి నరేష్ 'బచ్చల మల్లి' మునుపెన్నడూ చూడని రగ్గడ్ అవతార్‌లో కనిపిస్తున్నారు. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి దర్శకత్వంలో సామజవరగమన, ఊరు పేరు భైరవకోన వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన హాస్య మూవీస్ పతాకంపై రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మించిన ఈ రస్టిక్ యాక్షన్ డ్రామా ఈ నెల 20న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా టీజర్, పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈరోజు నేచురల్ స్టార్ నాని ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. నాని మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా టీజర్ చూసి నరేష్ కి ఫోన్ చేశాను. ఈ సినిమా కోసం ఏదైనా చేయాలనే ఉందని చెప్పాను. సినిమా ఖచ్చితంగా హిట్ అయిపోయింది, అది బ్లాక్ బస్టరా, ఏ రేంజ్ అనేది టైం డిసైడ్ చేస్తుందని చెప్పాను. నాకు నేనుగా ఈవెంట్ కి వచ్చాను. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. టీజర్, ట్రైలర్ అదిరిపోయాయి. నరేష్ హిట్ కొడతాడనే నమ్మకం ఆడియన్స్ లో కూడా వచ్చేసింది. సుబ్బు నా ఫేవరెట్ అసిస్టెంట్ డైరెక్టర్. మజ్ను సినిమా చేస్తున్నప్పుడు తను నా వన్ మేన్ ఆర్మీ. ఏ అవసరం ఉన్నా తననే అడిగేవాణ్ణి. ఆ సినిమా సక్సెస్ లో సగం క్రెడిట్ తనది కూడా. అప్పుడే తను డైరెక్ట్ అయిపోతాడని చెప్పాను. తన జర్నీ చూసినప్పుడు చాలా ఆనందంగా ఉంది. బచ్చలమల్లి చూసినప్పుడు సుబ్బు కి తన బలం దొరికిందని అనిపించింది. సుబ్బు బ్లాక్ బస్టర్ కొట్టాలి. ఈ సినిమా ప్రొడ్యూసర్స్ కి బెస్ట్ విషెస్. ఈ సినిమా మ్యూజిక్ డైరెక్టర్ విశాల్ చంద్రశేఖర్ నా ఫేవరెట్. కృష్ణగాడి వీరప్రేమగాధ నా ఫేవరెట్ ఫిలిం. దానికి చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు . ఈ సినిమాలో మ్యూజిక్ కి చాలా డెప్త్ ఉంది .సుబ్బు ట్రైలర్ లోనే కథ చెప్పాలనుకున్నాడు అంటే సినిమాలో ఇంకెంత హానెస్ట్ గా ప్రయత్నించి ఉంటాడో నేను ఊహించగలను. అమృత ఆల్ ది వెరీ బెస్ట్. టీం అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. ఈ క్రిస్మస్ మనదే. ఈ డిసెంబర్లో పుష్ప2 ఫుల్ మీల్స్ పెట్టేసింది. ఈ డిసెంబర్ ని బచ్చలమల్లి సక్సెస్ తో మంచి డెసర్ట్ గా ఎండ్ చేస్తారని కోరుకుంటున్నాను' అన్నారు.



# సూర్యతో సౌత్‌క్వీన్ త్రిష

హీరో సూర్య మెగా-ఎంటర్‌టైనర్ 'సూర్య 45' ఇటీవలే గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. మల్టీ ట్యాలెంటెడ్ ఆర్జే బాలాజీ ఈ మాగ్నమ్ ఓపస్ కి దర్శకత్వం వహిస్తున్నారు. జోకర్, అరువి, ధీరన్ అధిగారం ఒండ్రు, ఖైదీ, సుల్తాన్, ఒకే ఒక జీవితం, ఫర్హానా వంటి బ్లాక్‌బస్టర్‌లను రూపొందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పై ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రొడక్షన్ హౌస్ మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ మూవీ. తాజాగా మేకర్స్ ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో సౌత్ క్వీన్ త్రిష హీరోయిన్ గా నటిస్తున్నట్లు అనౌన్స్ చేశారు. ప్రాజెక్ట్ లోకి వెల్ కం చెబుతూ రిలీజ్ చేసిన పోస్టర్ లో త్రిష చరిస్మాటిక్ ప్రజెన్స్ కట్టిపడేసింది. ఎస్ ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు హై బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 2025 సెకండ్ హాఫ్ లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలోని మిగతా నటీనటులు, టెక్నిషియన్స్ వివరాలని త్వరలో మేకర్స్ తెలియజేస్తారు.



# ది రేజ్ ఆఫ్ డాకు'

కథల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, ప్రతి చిత్రంతో ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తూ, వరుస భారీ విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, తన తదుపరి చిత్రం 'డాకు మహారాజ్'ను బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో చేస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. కేవలం ప్రకటనతోనే 'డాకు మహారాజ్'పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ప్రచార చిత్రాలతో ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి.



ముఖ్యంగా ఇటీవల విడుదలైన టైటిల్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. నందమూరి అభిమానులతో పాటు, సాధారణ ప్రేక్షకుల్లోనూ ఈ సినిమా చూడాలనే ఆసక్తి రోజురోజుకి పెరుగుతోంది. ఆ ఆసక్తిని రెట్టింపు చేస్తూ, ఇప్పుడు ఈ చిత్ర పాటల పండుగ మొదలైంది. బాలకృష్ణ నటించిన గత మూడు చిత్రాలకు అద్భుతమైన సంగీతం అందించి, ఆ ఘన విజయాలలో కీలక పాత్ర పోషించిన తమన్ 'డాకు మహారాజ్' చిత్రానికి కూడా సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి 'ది రేజ్ ఆఫ్ డాకు' పేరుతో మొదటి గీతం విడుదలైంది.

బాలకృష్ణ, తమన్ కలయిక అంటే, సంగీత ప్రియుల్లో ఉండే అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా, తమన్ ఈ పాటను అద్భుతంగా స్వరపరిచారు. 'డాకు మహారాజ్' పాత్ర తీరుని తెలియజేసేలా గీత రచయిత అనంత శ్రీరామ్ అర్థవంతమైన, శక్తివంతమైన సాహిత్యాన్ని అందించారు. "దేగ దేగ దేగ దేఖో వో దేఖో బేగా.. ఈ గుర్రంపై నరసింహం చేసే సవారి ఇదేగా" వంటి పంక్తులతో మరోసారి తన కలం బలం చూపించారు.

లిరికల్ వీడియోలో బాలకృష్ణ మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో కనిపిస్తున్నారు.

విజువల్‌గా అద్భుతంగా ఉంది. ప్రతి ఫ్రేమ్‌లో భారీతనం కనిపిస్తోంది.


వెర్సటైల్ హీరో చియాన్ విక్రమ్, మండేలా, మావీరన్ చిత్రాలతో ప్రశంసలు అందుకునన్న క్రియేటివ్ డైరెక్టర్ మడోన్ అశ్విన్‌తో కొలాబరేట్ అవుతున్నారు. ఈ చిత్రానికి చచియాన్63 అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు, శాంతి టాకీస్ ప్రొడక్షన్ నంబర్ 3 గా నిర్మాత అరుణ్ విశ్వ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అఫీషియల్ గా అనౌన్స్ చేశారు, ఈ కొలాబరేషన్ అశ్విన్ క్రియేటివిటీ, విక్రమ్ పవర్‌హౌస్ పెర్ఫార్మెన్స్ బ్లెండ్ చేసి మరపురాని సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించనుంది. మడోన్ అశ్విన్ విక్రమ్ కు సరిపోయే సబ్జెక్ట్ తో సరికొత్త అవతార్‌లో చూపించబోతున్నారు. ఈ చిత్రం త్వరలో ప్రారంభమవుతుంది. నిర్మాత అరుణ్ విశ్వ మాట్లాడుతూ.."దేశంలోని అత్యుత్తమ నటులలో ఒకరైన చియాన్ విక్రమ్ సర్‌తో కలిసి మా ప్రొడక్షన్ నంబర్ 3ని ప్రకటించడం మాకు చాలా సంతోషంగా వుంది. అతని ప్రయాణం ఎందరికో స్ఫూర్తినిస్తుంది. మనకు ఎన్నో చిరస్మరణీయమైన పాత్రలు, సంచలనాత్మక చిత్రాలను అందించిన నటుడితో చేతులు కలపడం మాకు గౌరవం. ఈ చిత్రానికి మండేలా, మావీరన్‌లను అందించిన అత్యుత్తమ డైరెక్టర్ మడోన్ అశ్విన్ దర్శకత్వం వహించనున్నారు' అన్నారు.



## విక్రమ్ కొత్త చిత్రం అనౌన్స్‌మెంట్

# అప్పన్నలా రామ్‌చరణ్‌ని చూస్తే షాక్

రామ్ చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఈ క్రమంలో ముఖ్య పాత్రను పోషించిన శ్రీకాంత్ మీడియాతో చిత్ర విశేషాలను పంచుకున్నారు. ఆయన చెప్పిన



సంగతులివే..

**గేమ్ చేంజర్‌లో మీ పాత్ర ఎలా ఉండబోతోంది?**

శంకర్‌తో పని చేయాలని ప్రతీ ఒక్క ఆర్టిస్ట్‌కు ఉంటుంది. గేమ్ చేంజర్ కథ ఆయన ఫస్ట్ హాఫ్ చెప్పినప్పుడు ఈ పాత్రను నాకు ఎందుకు చెబుతున్నారా? అని అనుకున్నాను. సెకండాఫ్ చెప్పిన తరువాత ఈ పాత్రను కచ్చితంగా నేనే చేయాలని అనుకున్నాను. నా కారెక్టర్ అంత బాగా ఉంటుంది. గెటప్ కూడా చాలా కొత్తగా ఉంటుంది. ఈ ప్రోస్థటిక్ మేకప్‌కే నాలుగు గంటలు పట్టేది.

**శంకర్ వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ఎలా ఉంది?**

శంకర్ పనితనం గురించి నేను కొత్తగా చెప్పాల్సిన పని లేదు. ఆయన చాలా సహనంతో ఉంటారు. అనుకున్నది అనుకున్నట్టు వచ్చే వరకు టేక్స్ తీసుకుంటూనే ఉంటారు. ప్రతీ కారెక్టర్‌ను ఆయన నటించి చూపిస్తారు.

**గెటప్ చాలా కొత్తగా ఉంది కదా.. ఈ లుక్‌ను ఎలా ఫైనల్ చేశారు?**


మా తండ్రి గెటప్‌ను చూసే నాకు ఈ క్యారెక్టర్ లుక్‌ను ఫిక్స్ చేశారు. గెటప్ వేసుకుని నేరుగా ఇంటికి వెళ్లాను. మా అమ్మ నన్ను చూసి షాక్ అయ్యారు. హేయ్ బేబీ (నవ్వుతూ) అని సరదాగా పిలిచాను. అప్పుడు నా గెటప్ సరిగ్గా సెట్ అయిందని అనుకున్నాను.

**రామ్ చరణ్ మళ్లీ వర్క్ చేశారు? అప్పటికీ ఇప్పటికీ తేడా ఏమైనా గమనించారా?**

గోవిందుడు అందరివాడేలే చిత్రం టైంలో రామ్ చరణ్ చాలా యంగ్. ఇప్పుడు చాలా ఎదిగాడు. గ్లోబల్ స్థాయికి ఎదిగాడు. అప్పన్న పాత్రను రామ్ చరణ్ పోషించిన తీరు చూస్తే అంతా షాక్ అవుతారు. చాలా కొత్తగా అనిపిస్తాడు. రామ్ చరణ్ నన్ను ఎప్పుడూ అన్నా అని ఆప్యాయంగానే పిలుస్తాడు.

**డిఫరెంట్ పాత్రలను ఎంచుకుంటున్నారు కదా.. ఆడియెన్స్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో అని భయపడుతుంటారా?**

దేవర చిత్రంలోనూ డిఫరెంట్ పాత్రను పోషించా. అఖండ టైంలోనూ కాస్త భయపడ్డాను. ఆపరేషన్ దుర్యోధన చిత్రాన్ని రిసీవ్ చేసుకున్నారు. అప్పటి నుంచి నాకు కాస్త ధైర్యం ఏర్పడింది.



# థాయ్‌ల్యాండ్ బీచ్‌లో దిశా

బికినీ బీచ్ సెలబ్రేషన్స్ లో చెలరేగిపోవడం ఎలానో దిశా పటానీకి నేర్పాల్సిన పని లేదు. బికినీలు, స్విమ్ సూట్లతో అగ్గి రాజేయడంలో దిశా ఇప్పటికే పీహెచ్‌డి పూర్తి చేసింది. లోదుస్తుల కంపెనీ కెల్విన్ క్లెయిన్ బ్రాండ్ అంబాసిడర్ గా కొన్నేళ్లుగా అలుపెరగకుండా సేవలందిస్తున్న ఈ బ్యూటీ ఫ్యాన్స్ ఫాలోయింగ్ గురించి తెలిసిందే. ప్రస్తుతం దిశా థాయ్‌లాండ్‌లోని కో స్యామ్యూయ్ బీచ్‌లో తన గాళ్స్ గ్యాంగ్ తో చిల్ చేస్తోంది. ప్రస్తుత బీచ్ డేస్‌ను చాలా స్పెషల్ గా ప్లాన్ చేసింది దిశా. ఇటీవల తన ఇన్‌స్టాలో ఓ మిర్రర్ సెల్ఫీని షేర్ చేసింది. ఈ సెల్ఫీ నిజంగా స్టన్నర్.. దిశాలోని హై స్టైల్ ఎనర్జీ ఈ లుక్ లో కనిపిస్తోంది. నారింజ పూల డిటెయిలింగ్ తో రూపొందిన పసుపు రంగు బికినీలో దిశా మైండ్ బ్లాక్ చేసింది. తనదైన స్టైలిష్ లుక్‌తో హాలిడేని స్పెషల్ గా మార్చింది. అందమైన గొలుసు నెక్‌లైన్ ... లోవెయిస్ట్ బికినీ బాటమ్స్‌తో మైండ్ బ్లాక్ చేసింది. ఈ హాలీడే ట్రిప్ లో దిశాతో పాటు చిల్ చేస్తున్న గాళ్స్ గ్యాంగ్ లో టైగర్ ష్రాఫ్ సోదరి కృష్ణ ష్రాఫ్.. మౌని రాయ్ కూడా ఉన్నారు. ఈ ముగ్గురూ పూల్ సైడ్ ట్రీట్ ని ఆస్వాధిస్తూ దుమ్ము రేపుతున్నారు. థాయ్‌లాండ్ వెకేషన్ సూపర్ స్టైలిష్‌గా మారింది. ఆ ముగ్గురూ కలిసి ఉన్న ఫోటోలు కూడా వైరల్ గా మారుతున్నాయి. దిశా పటానీ ఇటీవల వరుసగా సౌత్ లో పాన్ ఇండియా సినిమాల్లో నటిస్తోంది.

## విష్ణు మంచు నేతృత్వంలో తరంగ వెంచర్స్

నటుడు, నిర్మాత విష్ణు మంచు నేతృత్వంలోని మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ టెక్ ఫండ్ అయిన తరంగ వెంచర్స్‌లోకి హాలీవుడ్ స్టార్ విల్ స్మిత్‌ను దించాలని ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు విల్ స్మిత్‌ని కీలక భాగస్వామిగా చేరడానికి చివరి దశ చర్చలు జరుగుతున్నాయి. %వి%50 మిలియన్ల ఫండ్, మరో %వి%50 మిలియన్ల పొటెన్షియల్ ఎక్స్ టెన్షన్ కోసం పెట్టుబడిగా పెట్టనున్నారు. మీడియా, వినోద రంగంలో ఆవిష్కరణలను పెంచడం లక్ష్యంగా ఈ సంస్థ పని చేస్తుంది. మారుతున్న సాంకేతికతలు, ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లు, యానిమేషన్, గేమింగ్, బ్లాక్‌చెయిన్, ఎఆర్, విఆర్, ఎఐ వంటి అధునాతన సాంకేతికత వంటి పరిశ్రమలలో పెట్టుబడి పెట్టాలని యోచిస్తున్నారు. ఇది ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీతో మద్దతు ఇవ్వడానికి కూడా ప్రయత్నిస్తుంది. ఈ తరంగ వెంచర్స్‌లో భారతీయ నటుడు, నిర్మాత, వ్యవస్థాపకుడు మంచు విష్ణు, దశాబ్దాల అనుభవం ఉన్న ఆర్థిక నిపుణురాలు అదిశ్రీ, రియల్ ఎస్టేట్ అండ్ పెన్షన్ ఫండ్స్‌లో కెనడియన్ పెట్టుబడిదారు ప్రద్యుమన్ ఝులా, భారతీయ మీడియాలో అనుభవజ్ఞుడైన వినయ్ మహేశ్వరి, హాలీవుడ్ స్టార్ విల్ స్మిత్, పెట్టుబడిదారుల సంబంధాలు మరియు ఫండ్ కార్యకలాపాలలో నిపుణులైన దేవేష్ చావ్లా, సతీష్ కటారియా భాగస్వాములుగా ఉండనున్నారు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**